




Published From Hyderabad, Mahabubnagar and Kadapa

# వార్తా తరంగాలు

జాతీయ దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :26 | సంచిక :155 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | గురువారం 15 అక్టోబర్ 2026 | పేజీలు :12 | వేల రూ5 /-


## దసరాకు 7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం

**7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం**

**ఈ నెల 20 వరకు అందుబాటులో ప్రత్యేక సర్వీసులు**

**ఆరు కీలక తేదీల్లో స్పెషల్ బస్సుల్లో 50 శాతం అధిక ఛార్జీల వసూలు**

**మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం యథాతథం**

**హైదరాబాద్‌లోని ప్రధాన కేంద్రాల నుంచి వివిధ జిల్లాలకు బస్సులు**




**హైదరాబాద్ అక్టోబరు 14:**బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీదేవి వెల్లడించారు.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక తేదీల్లో ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. అక్టోబరు 9, 10, 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయాణంలో అక్టోబరు 25, 26 తేదీల్లో ఈ పెరిగిన ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, సాధారణ రోజుల్లో నడిచే బస్సుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అన్ని బస్సుల్లో యథావిధిగా కొనసాగుతుంది.ఈ 7 వేల - మిగతా3లో

## భయపడొద్దు, పెట్టుబడులు పెట్టండి

### 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీ: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ అక్టోబరు 14:**2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈరోజు 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు.ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2034 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని



లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. బిజినెస్ సమ్మిట్-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.2047 నాటికి భారత్ స్వాతంత్ర్యం సాధించి 100 ఏళ్లు పూర్తిచేసుకోనుందని సీఎం రేవంత్ గుర్తుచేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రాల - మిగతా3లో

## యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

**: మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, అక్టోబర్14:** రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశు గ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశు గ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు,



పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై బీజేపీ ఫోకస్

**హైదరాబాద్ అక్టోబరు 14:**తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలువురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది.ఈ రెండు స్థానాలకు సంబంధించి ఆశావహుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు బీజేపీ రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలను స్వీకరించాయి. ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయకత్వానికి అందజేయనున్నాయి.మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ - మిగతా3లో






వార్తాతరంగాలు

గురువారం 15 అక్టోబర్ 2026

# సంపాదకీయం

## భారత్‌లో స్టార్‌లింక్ వివాదం

భారత్‌లో స్టార్‌లింక్ ఎంట్రీపై ఎలాన్ మస్క్ వ్యాఖ్యల కలకలం రేపుతున్నాయి. అంబానీపై విమర్శలు స్పెక్ట్రమ్ కేటాయింపులు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి స్పందనలతో వివాదం ప్రారంభమయింది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, భారత పారిశ్రామిక దిగ్గజం ముఖేష్ అంబానీల మధ్య నడుస్తున్న వాణిజ్య పోరు సరికొత్త రాజకీయ, సామాజిక రచ్చకు దారితీసింది. భారత ప్రజలపై తమ ఏకఛత్రాధిపత్యాన్ని కాపాడుకోవడానికి కొందరు ఒలిగార్క్‌లు స్టార్‌లింక్‌ను అడ్డుకుంటున్నారు.. భారత్‌కు నిజమైన బాస్ అంబానీయేనా? అంటూ ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా విరుచుకుపడటంతో ఈ అంశం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలు కేవలం ఒక వ్యాపార పోటీకి ప్రతిరూపమా లేక దేశీయ నియంత్రణలు, భద్రతా ప్రమాణాలకు సంబంధించిన అంశమా అన్నది లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.స్టార్‌లింక్ అనేది ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ రూపొందించిన లో-ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహ నెట్‌వర్క్. సాంప్రదాయ ఫైబర్ లేదా సెల్ టవర్ల అవసరం లేకుండా, అంతరిక్షంలో ఉన్న వేలాది చిన్న ఉపగ్రహాల ద్వారా నేరుగా భూమిపై ఉన్న డిష్, రిసీవర్లకు హై-స్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్‌ను ఇది అందిస్తుంది. భౌగోళికంగా చేరుకోలేని కొండ ప్రాంతాలు, అడవులు , మారుమూల గ్రామాలకు ఇది ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. భారత్‌లో ప్రవేశించేందుకు స్టార్‌లింక్ గత ఐదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వ్యాపార నిబంధనలు , స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతులపై దేశీయ టెలికాం కంపెనీలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌తో ప్రధాన విభేదాలు తలెత్తాయి.అసలు వివాదానికి ప్రధాన మూలం స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం . అంతర్జాతీయ నిబంధనల ప్రకారం శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయకుండా పరిపాలనా ప్రాతిపదికన కేటాయించాలని మస్క్ వాదిస్తుండగా, దేశీయ స్పెక్ట్రమ్‌ను వేలం ద్వారా మాత్రమే కేటాయించాలని, అప్పుడే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉంటుందని అంబానీ నేతృత్వంలోని జియో పట్టుబట్టింది. దీనికితోడు జాతీయ భద్రత, డేటా లోకలైజేషన్ అంశాలు ప్రధాన అవరోధాలుగా మారాయి. భారతీయుల డేటా దేశీయ సర్వర్లలోనే భద్రంగా ఉండాలని, భద్రతా ఏజెన్సీలు నిఘా పెట్టేలా శాటిలైట్ గేట్‌వేలను ఏర్పాటు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. మస్క్ ఆరోపణలను కేంద్ర నివేదికలు తీవ్రంగా ఖండించాయి. టెలికాం నియంత్రణలన్నీ పారదర్శకంగా, వివక్ష రహితంగా ఉన్నాయని, స్టార్‌లింక్‌తో పాటు ఇతర మూడు సంస్థలు కూడా ఒకే భద్రతా తనిఖీల దశలో ఉన్నాయని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఈ వ్యాపార పోరు కాస్త రాజకీయ రంగు పులుముకుంది. మస్క్ వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. వెల్‌కమ్ టూ ఇండియా ఎలాన్.. అసలు వ్యక్తి ఎవరో తెలిసే వరకు వేచి చూడండి అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనికి మస్క్ థాంక్యూ రాహుల్, ఇది నిజంగా ఆందోళనకరం అని బదులిచ్చారు. ఇక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ, వినూత్న శాటిలైట్ ఇంటర్నెట్ సాంకేతికతను భారత్ ఆహ్వానించాలని, కొందరి పారిశ్రామిక ప్రయోజనాల కోసం అంతర్జాతీయంగా బ్రాండ్ ఇండియా ను బలహీనపరచకూడదని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు దీనిని కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ దిగ్గజాల బంధానికి నిదర్శనంగా విమర్శించగా, బిఆర్ఎస్, బిజెపి వర్గాలు భద్రతా నియంత్రణలను పక్కనబెట్టి విదేశీ సంస్థలకు కార్పెట్ పరిచే ప్రసక్తే లేదని స్పష్టం చేశాయి. ఈ మొత్తం వివాదంపై ముఖేష్ అంబానీ, రిలయన్స్ జియో వర్గాలు ఇప్పటివరకు ప్రత్యక్షంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే, జియో కూడా స్వయంగా అంతరిక్ష ఉపగ్రహ ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను సొంతంగా అభివృద్ధి చేసేందుకు బిలియన్ డాలర్ల ప్రణాళికలతో సిద్ధమవుతోంది. కాబట్టి, విదేశీ దిగ్గజమైన స్టార్‌లింక్ భారత్‌లోకి ముందే అడుగుపెడితే దేశీయ టెలికాం పరిశ్రమకు, ముఖ్యంగా 5+ వ్యాపారానికి గట్టి పోటీ ఎదురవుతుందనేది బహిరంగ రహస్యమే.నిబంధనలు తీరి స్టార్‌లింక్ భారత మార్కెట్లోకి వస్తే మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ విప్లవం రావడం ఖాయం. అయితే డివైజ్ ధరలు, ప్లాన్ చార్జీలు సామాన్యుడికి అందుబాటులో ఉంటాయా లేదా అన్నది ప్రశ్నార్థకమే. ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలు కేవలం ఏకపక్ష వ్యాపార కోపంతో కూడుకున్నవా లేక విదేశీ పెట్టుబడులకు భారత నిబంధనలు కఠినంగా మారుతున్నాయా అనే దానిపై విస్తృత విశ్లేషణలు నడుస్తున్నాయి. జాతీయ భద్రత , డేటా రక్షణ విషయంలో రాజీ పడకుండానే, దేశీయ , అంతర్జాతీయ సంస్థలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా భారత టెలికాం రంగాన్ని ఆరోగ్యకరమైన పోటీ వైపు నడిపించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. టెక్ దిగ్గజం, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత ప్రధాన మంత్రి అంబానీ గారూ.." అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు దుమారం రేపుతున్నాయి. భారత్‌లో తన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. దేశీయ టెలికాం రంగాన్ని శాసిస్తున్న ముకేశ్ అంబానీ ప్రయోజనాల కోసమే తమకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఇది ముమ్మాటికీ గుత్తాధిపత్యమేనని ఆరోపించారు. భారత్‌లో తన స్టార్ లింక్ ఇంటర్నెట్ సేవలకు అడ్డంకులు తొలగకపోవడంతో రిలయన్స్ అధినేతను, కేంద్రంలో అధికారంలో ఉన్న చీణూ బీజేపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఎలాన్ మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపులు, భారత్‌లోకి స్టార్‌లింక్ ప్రవేశంపై రిలయన్స్ జియోతో వివాదం నడుస్తున్న సమయంలో ఎలాన్ మస్క్ పాత పోస్టులు షేర్ చేసి అటు కేంద్రంలోని బీజేపీని, ఇటు అంబానీని ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.తన ఆరోపణలకు బలం చేకూర్చేందుకు ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'అల్ జజీరా' గతంలో రాసిన కథనాలను షేర్ చేశారు. ఎలక్టోరల్ బాండ్ల) ద్వారా రిలయన్స్ అనుబంధ సంస్థగా ప్రచారంలో ఉన్న 'క్విక్ సప్లై' కంపెనీ, అధికార బీజేపీకి రూ. 385 కోట్లు, శివసేన పార్టీకి రూ. 25 కోట్లు విరాళంగా ఇచ్చిందని ఆ కథనాల్లో కనిపిస్తుంది. బీజేపీకి అందిస్తున్న విరాళాల ద్వారానే రిలయన్స్ అధినేత అంబానీ మద్దతు పొందుతున్నారని మస్క్ ఆరోపించారు. అయితే, క్విక్ సప్లై కంపెనీ ఇండిపెండెంట్ సంస్థ అని, దాంతో తమకు ఎలాంటి సంబంధం లేదని రిలయన్స్ ఇదివరకే క్లారిటీ ఇచ్చింది. మస్క్ చేసిన తాజా వ్యాఖ్యలపై రిలయన్స్ నేరుగా స్పందించలేదు. వెనిజులాలో స్టార్ లింక్ సేవలు ప్రారంభమవుతున్నాయని, అందుకు కావాల్సిన అన్ని పర్మిషన్లు వచ్చాయని మస్క్ మరో పోస్ట్ చేశారు.ఎలాన్ మస్క్ ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. భారత్ ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని, అన్ని సంస్థలకు ఒకే విధమైన రూల్స్ ఉంటాయని తెలిపింది. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్‌తో పాటు జియో శాటిలైట్, భారతీ ఎయిర్‌టెల్ మద్దతున్న వన్ వెబ్ కంపెనీలకు కూడా ప్రాథమిక లైసెన్సులు ఇచ్చామని కేంద్రం పేర్కొంది. అయితే వాణిజ్య సేవలు, స్పెక్ట్రమ్ కేటాయింపులకు ముందు భద్రతాపరమైన తనిఖీలు తప్పనిసరి అని, ఏ సంస్థలకు కేంద్రం వత్తాసు పలకాల్సిన అవసరం లేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. అన్ని కంపెనీలకు ఒకే విధమైన భద్రతా నియమాలు వర్తిస్తాయని కేంద్రం స్పష్టం చేసింది. భారత్‌లో స్టార్ లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ తేవాలని మస్క్ ప్రయత్నిస్తున్న క్రమంలో దేశంలోని వ్యాపార నిబంధనలు, స్పెక్ట్రమ్ కేటాయింపు పద్ధతులపై రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌తో ఆ విదేశీ కంపెనీ మధ్య విభేదాలు తలెత్తాయి.

# వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత

**మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, అక్టోబర్ 14:** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇళ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## మళ్లీ ఈ జిల్లాలో వలసలు మొదలైనయి

**: హరీశ్ రావు**



కేసీఆర్ ఎప్పుడో చెప్పారు.. కాంగ్రెసోళ్లు గెలిస్తే రైతు బంధుకు రాం రాం.. దళిత బంధుకు జై భీమ్.. అయిందా మరి ఇప్పుడు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గద్వాల రైతుల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టిండు. రైతు బీమా బంద్ పెట్టిండు. 24 గంటల కరెంట్ 7 గంటలకు వచ్చేసింది.. కళ్యాణ లక్ష్మి పిల్లలు పుట్టినంక వస్తుంది.. కేసీఆర్ ఉన్నప్పుడు కల్యాణలక్ష్మి పెళ్లికి వచ్చింది.. రేవంత్ రెడ్డి వచ్చినంక పిల్లలు పుట్టిన తర్వాత వచ్చింది. తులం బంగారం ఇస్తమన్నరు.. ఉత్తదైపోయిందా.. లేదా..? అని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి పాలమూరు ద్రోహి అన్నారు హరీశ్ రావు. ఇయ్యాళ్ల పాలమూరు బిడ్డ అని చెప్పుకునే అర్హత రేవంత్ రెడ్డికి లేదు. ఎందుకంటే నువ్వు పాలమూరు ఎత్తిపోతలను పండబెట్టినవ్.. నీళ్లు ఇయ్యలేదు. మళ్లీ పాలమూరు జిల్లాలో వలసలు మొదలైనయి. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలకు వచ్చే మాట ఒక్కటే. నిరంజనన్న మీకు అండగా ఉన్నరు.. హనుమంతు అద్భుతంగా - మిగతా3లో



## ఓటు నమోదుకు మరో అవకాశం..

**సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక ప్రకటన**

**హైదరాబాద్, అక్టోబర్ 14**:తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా అర్హత సాధించిన వారు, ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారి కోసం ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఈ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకుని ఫారమ్-6 దరఖాస్తును సమర్పించి తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సీఈవో సూచించారు. అదేవిధంగా, ప్రస్తుతం విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాలో ఎవరి పేరు కనిపించకపోయినా, జాబితాలో పేరు లేనివారు వెంటనే ఫారమ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.

# ధరల మంట..

## కోరలు చాస్తోన్న ఆహార ద్రవ్యోల్బణం



**హైదరాబాద్:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలతో దేశంలో అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్న ధరలు కోట్లాదిమంది ప్రజల కష్టార్జితాన్ని, పొదుపును హరించి వేస్తున్నాయి. నిరంతర ద్రవ్యోల్బణం ద్వారా ప్రభుత్వాలు ప్రజల సంపదలో గణనీయమైన భాగాన్ని వారికి తెలియకుండానే హరించగలవు అని వందేళ్ల కిందటే ప్రఖ్యాత ఆర్థికవేత్త కీన్స్ చేసిన హెచ్చరిక నేటి పరిస్థితులకూ సరిపడుతోంది. జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన నివేదిక ప్రకారమే... ఆహార పదార్థాలు, ఇంధన సంబంధిత రవాణా వ్యయాలు పెరగడంతో రెండేళ్ల గరిష్టానికి చిల్లర ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆగస్టులో 4.83 శాతంగా నమోదైన వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో అమాంతంగా 5.54 శాతానికి పెరిగింది. 2024 అక్టోబర్‌లో నమోదైన 6.21 శాతం తరువాత ఇదే అత్యధిక స్థాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో 6 శాతం పైనే అన్న అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసగా నాలుగు నెలలుగా ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణం కోరలు చాస్తోంది. ఆగస్టులో 5.97 శాతం నుంచి 7.74 శాతానికి ఎగబాకింది. ఎన్నడూ లేనంతగా... ఉల్లి ద్రవ్యోల్బణం ఏకంగా 108.09 శాతం, బియ్యం 40 శాతం, పంచదార 30 శాతం పెరిగాయి. దేశంలో పనిచేసే వారిలో 94 శాతం అసంఘటిత రంగంలోనే ఉన్నారు. వారి కొనుగోలు శక్తి రోజురోజుకూ క్ష?ణిస్తోంది. ఆదాయమంతా ఆహారం, అద్దె, రవాణా తదితర అవసరాలకే సరిపోతోంది. పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, మందులు వంటి విషయాల్లో రాజీ పడాల్సి వస్తోంది. పొదుపు సంగతే మరిచిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న దుస్థితి. దేశంలో గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతానికి ఎగబాకితే, రాష్టంలో 6.29 శాతానికి పెరిగింది. రాబోయే మూడు నెలల్లో పండగలు రానుండటంతో ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటే పరిస్థితి. రాష్ట్రం 15 శాతం అభివృద్ధిలో ముందుకు పోతోందని ముఖ్యమంత్రి చెబుతుంటే ద్రవ్యోల్బణం దేశ సగటుకన్నా ఎక్కువగా పెరగడం గమనార్హం. పశ్చిమాసియా సంక్ష?భం నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులు, వంట నూనెలు, పప్పుల దిగుమతులు తగ్గిపోయి, ధరలు భారీగా పెరిగాయి. ఇంధన దిగుమతులను తగ్గించుకునే పేరుతో ఇథనాల్‌ను పెట్రోలులో కలిపేందుకు కేంద్రం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు ఆహార ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోశాయి. ఇ 20 పేరుతో బియ్యం, మొక్కజొన్న, చెరకును విచ్చలవిడిగా ఇథనాల్ తయారీకి వినియోగిస్తోంది. గత ఏడాది 32 లక్ష?ల టన్నుల బియ్యాన్ని వినియోగిస్తే, ఈ ఏడాది జూన్ 30 నాటికే 42 లక్ష?ల టన్నుల బియ్యాన్ని ప్రైవేటు డిస్టిలరీలకు కేటాయించారు. రూ.10 వేల కోట్లకు పైగా ప్రజల సొమ్మును రాయితీగా కట్టబెట్టారు. ఈ చర్యల వల్ల ఆహారం, పశుదాణా, నీటి వనరులు, సాగుభూములపై తీవ్ర ప్రభావం పడుతోందని ఎందరో మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఇదే అంశాన్ని అంచనా వేసి, తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత్ నాగేశ్వరన్ ఇచ్చిన సలహాను సైతం కేంద్రం పెడచెవిన పెట్టింది. ఏటా ఇతర దేశాలకు కోటి 20 లక్ష?ల టన్నుల పంచదారను ఎగుమతి చేసే మన దేశం ఇప్పుడు భారీగా దిగుమతులపై ఆధారపడుతోంది. ఈ పరిణామాలు, ఎల్‌నినో ప్రభావంతో కోటి టన్నులకుపైగా బియ్యం ఉత్పత్తి తగ్గిపోయింది. నెల రోజుల వ్యవధిలోనే కిలోకు రూ.20 నుంచి రూ.40 వరకూ ధరలు పెరిగిపోయాయి. మొక్కజొన్న ఇథనాల్‌కు మళ్లడంతో పౌల్ట్రీ ఉత్పత్తుల, పాల ధరలు భారీగా పెరిగి సామాన్యుడు పౌష్టికాహారానికి దూరమవుతున్నాడు. మోడీ ప్రధాని అయ్యేనాటికంటే తక్కువగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఉన్నా సామాన్యుడిపై మోపిన భారం అన్ని ధరల పెరుగుదలనూ మరింత తీవ్రం చేసింది.ఈ ఏడాది కాలంలో రూపాయి 7.5 శాతం పతనమైంది. 30 బిలియన్ టన్నుల విదేశీ మారక నిల్వలు స్టాక్ మార్కెట్ నుంచి పలాయనం చిత్తగించాయి. ఆర్‌బిఐ వడ్డీ రేట్లు పెంచడం సామాన్యులకు ఇఎంఐలను భారం చేసింది మినహా ఎఫ్‌డిఐలను ఆపలేకపోయింది. ఇప్పటికే పప్పు దినుసుల దిగుమతులు 60 శాతానికి ఎగబాకాయి. ఇంధన దిగుమతులు మోడీ ఏలుబడిలో 77 శాతం నుంచి 89 శాతానికి పెరిగిపోయాయి. ఉపాధి హామీ చట్టాన్ని వి.బి గ్రామ్ జి పథకంగా మార్చడం, ఇతర మార్పులతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనిదినాలు 23.2 శాతం తగ్గిపోయాయి. ఒక్కో కుటుంబానికి సగటు వార్షిక ఆదాయం రూ.13,190 నుంచి రూ.11,616కి పడిపోయింది. ఉపాధి హామీ నుంచి వచ్చే అరకొర ఆదాయం కూడా తగ్గడం, ఉపాధి అవకాశాలు కుంచించుకుపోవడంతో గ్రామీణ కుటుంబాల జీవనం తల్లకిందులైంది. ద్రవ్యోల్బణాన్ని గణాంకాలుగా కాకుండా కోట్లాది కుటుంబాల జీవన సమస్యగా గుర్తించి, కట్టడి చేయాలి.

## సిద్ధిపేటలో రేవంత్ టూర్..

# అప్రమత్తమైన హరీశ్!



**సిద్ధిపేట, అక్టోబరు 14:**తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదురుతోంది. బీఆర్ఎస్ కీలక నేతల నియోజకవర్గాలను ప్రధాన లక్ష్యంగా చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లడం, బహిరంగ సభలు నిర్వహించడం, తద్వారా స్థానిక నేతల అక్రమాలు, వైఫల్యాలను ఎండగట్టడం కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, తదుపరి అస్త్రాన్ని హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేటపై ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఇటీవల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో కేటీఆర్‌కు సంబంధించిన ఆరోపణలు, అక్రమాస్తులు, హోటళ్ల అంశాలను రేవంత్ రెడ్డి బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కలకలం రేపాయి. ఆ తర్వాత రేవంత్ రెడ్డి ప్రస్తావించిన ఆ హోటళ్లు తనవేనని కేటీఆర్ కూడా బహిరంగంగా అంగీకరించడంతో ఈ అంశం మరింత ఊపందుకుంది. ఈ క్రమంలోనే సిరిసిల్ల తరహాలోనే హరీశ్ రావు నియోజకవర్గమైన సిద్ధిపేటను కూడా టార్గెట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన ఖాయమన్న సంకేతాలు వెలువడటంతో హరీశ్ రావు ముందుగానే అప్రమత్తమయ్యారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా సిద్ధిపేటలో ఆయన భారీ సభ నిర్వహించారు. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సభలు నిర్వహించాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చినా మిగిలిన చోట్ల ఆశించిన స్పందన రాలేదు. కానీ హరీశ్ రావు మాత్రం దీన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో సఫలమయ్యారు. ఈ సమావేశాన్ని తన రాజకీయ బలప్రదర్శనకు చక్కని వేదికగా ఉపయోగించుకున్నారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేటకు వస్తారని, తనపై తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తారని హరీశ్ రావు ఈ సభలో ముందుగానే శ్రేణులకు వివరించారు. తనపై వచ్చే తుక్కు తుక్కు ఆరోపణలను నమ్మవద్దని ఆయన తన అభిమానులను, పార్టీ శ్రేణులను కోరారు. రేవంత్ రెడ్డి టార్గెట్ తనపైనే ఉంటుందని ముందే గ్రహించిన హరీశ్ రావు, కేడర్‌ను మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నం చేశారు. కేవలం విమర్శలను తిప్పకొట్టడమే కాకుండా, అధికార పార్టీపై ఎదురుదాడికి కూడా హరీశ్ రావు ప్లాన్ చేశారు. సీఎం అయిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటివరకు సిద్ధిపేటకు రెండు సార్లు వచ్చినా, ఇక్కడ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. రేపు మరోసారి సీఎం వస్తే ఈ హామీల అమలుపై గట్టిగా నిలదీయాలని తన పార్టీ శ్రేణులకు, ప్రజలకు హరీశ్ రావు పిలుపునిచ్చారుమొత్తానికి, సీఎం రేవంత్ రెడ్డి రాకముందే సిద్ధిపేట వేదికగా హరీశ్ రావు రాజకీయ పావులు కదపడం, తనపై జరిగే దాడిని తిప్పకొట్టేందుకు ముందస్తు వ్యూహాలు రచించడం ఆసక్తికరంగా మారింది. సిరిసిల్లలో ఎదురైన పరిణామాల నుంచి గుణపాఠం నేర్చుకున్న బీఆర్ఎస్ నేతలు, సిద్ధిపేటలో ఎలాంటి వ్యూహాత్మక తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. రాబోయే రోజుల్లో సిద్ధిపేట వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరింత తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# మూడేళ్ల- వేల కోట్ల రూపాయల టర్నోవర్

**హైదరాబాద్ అక్టోబరు 14:**తెలంగాణ రాజకీయాల్లో, పరిపాలనా యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ ప్రాజెక్ట్స్ వ్యాపార దూకుడు ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. 1991లో ప్రారంభమైన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దశాబ్దాల పాటు కేవలం ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, జాతీయ రహదారుల కాంట్రాక్టులకే పరిమితమైన సంస్థ. అలాంటి సంస్థ అకస్మాత్తుగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన గగనతల నిర్మాణాలను శాసించే స్థాయికి ఎదగింది. ఇది సాధారణ వ్యాపార వృద్ధిగా ఎవరూ చూడలేకపోతున్నారు. మూడేళ్ల కిందట రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఒక చిన్నపాటి ఉనికి మాత్రమే ఉన్న కుటుంబ వ్యాపారం.. నేడు ఏకంగా వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో మెగా ప్రాజెక్టులను ఒకదాని వెంట ఒకటి ఎలా ప్రారంభిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. సరిగ్గా మూడేళ్ల వెనక్కి వెళ్లి చూస్తే.. 2022-23 నాటికి హైదరాబాద్ ప్రైమ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో రాఘవ సంస్థ పేరు కేవలం ఇతర బిల్డర్లతో చిన్నపాటి జాయింట్ వెంచర్లలో తప్ప స్వతంత్రంగా ఎక్కడా పెద్దగా వినిపించలేదు. రాయదుర్గం సమీపంలో మొదలుపెట్టిన ఐరిస్ బై రాఘవ స్కై-విల్లా ప్రాజెక్ట్ ఒక్కటే వారి ఖాతాలో ఉన్న ఏకైక హై-ఎండ్ ప్రాజెక్ట్. కానీ, గత రెండున్నర మూడేళ్ల వ్యవధిలో.. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో చక్రం తిప్పే స్థాయికి చేరిన తర్వాత ఈ రియల్ ఎస్టేట్ గ్రాఫ్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆయన కుమారుడు హర్ష రెడ్డి, సోదరుడు ప్రసాద్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న సంస్థ.. అకస్మాత్తుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, తెల్లాపూర్, కొల్లూరు వంటి అల్ట్రా-లగ్జరీ హబ్‌లలో ఏకధాటిగా అరడజనుకు పైగా మెగా ప్రాజెక్టులను మార్కెట్లోకి వదలింఈ స్వల్ప వ్యవధిలోనే తెల్లాపూర్‌లో 8.2 ఎకరాల్లో 36 అంతస్తుల వేవ్ , కొల్లూరులో కోట్ల రూపాయల విలువైన లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ సేజ్ , నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 60 అంతస్తులకు పైగా ప్లాన్ చేసిన భారీ టవర్ల సింక్, అదే ప్రాంతంలో 63 అంతస్తుల ట్విన్ టవర్ల నోవా , కోకాపేట్ ప్రైమ్ జోన్‌లో 9.4 ఎకరాల్లో 58 అంతస్తుల నాలుగు స్కైస్క్రాపర్లతో కూడిన లింక్ వంటి భారీ వెంచర్లు వరుసకట్టాయి. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా పేరుగాంచిన కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో ఒక్కో ఎకరం ధర వంద కోట్ల రూపాయలకు పైగా పలుకుతుంటే.. పదుల కొద్దీ ఎకరాల భూములను సమీకరించేందుకు వేల కోట్ల మూలధనం ఎక్కడి నుంచి వచ్చిందన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో పాతుకుపోయిన దిగ్గజ డెవలపర్లు సైతం ఒక్కో మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి ఆచితూచి అడుగులు వేస్తుంటే.. రాఘవ గ్రూప్ మాత్రం ఏకంగా 60 అంతస్తుల ఆకాశహర్మ్యాలను లెక్కలేనన్ని నిర్మించే స్థాయికి ఎలా చేరింది? అన్నది సగటు ప్రజలకు వచ్చే సందేహం. అంతేకాకుండా, అంతస్తుల అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్సులు, రెరా ఆమోదాలు, మున్సిపల్ శాఖ నుంచి 60 అంతస్తుల ఎత్తుకు సంబంధించిన ప్రత్యేక జివోలు ఇంత శరవేగంగా ఎలా మంజూరవుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్నత హోదా, భూములు-లేఅవుట్లను నియంత్రించే రెవెన్యూ, మున్సిపల్ అధికార యంత్రాంగంపై ఉన్న పట్టు వల్లే ఈ అనుమతులు క్షణాల్లో దూసుకుపోతున్నాయా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్లియరెన్సుల కోసం సాధారణ బిల్డర్లు ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉన్న వేళ.. కేవలం ఒకే ఒక్క గ్రూప్‌కు చెందిన భారీ ప్రాజెక్టులకు మాత్రం రెడ్ కార్పెట్ ఎలా పరుస్తున్నారన్న దానికి సమాధానం అందరికీ తెలిసే ఉంటుంది.

# కౌకూర్ విల్లా ఆర్కిడ్స్ దారుణం

**హైదరాబాద్ అక్టోబరు 14:**సాధారణ నివాస ప్రాంతాలతో పోలిస్తే గేటెడ్ కమ్యూనిటీలు అత్యంత సురక్షితమైనవని, అక్కడ రౌండ్-ది-క్లాక్ సెక్యూరిటీ గార్డులు, సీసీ కెమెరాలు, కంట్రోల్డ్ యాక్సెస్ గేట్లు ఉండటం వల్ల పిల్లలు, వృద్ధులు ఎలాంటి భయం లేకుండా తిరగొచ్చని అంతా భావిస్తారు. అయితే, సికింద్రాబాద్ సమీపంలోని కౌకూర్ విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో బతుకమ్మ సంబరాల వేళ జరిగిన ఐదేళ్ల పిన్నారి అరేలియా కిడ్నాప్, దారుణ హత్య ఉదంతం ఈ భద్రతా భ్రమలను పూర్తిగా బద్దలు కొట్టింది. రక్షించాల్సిన సెక్యూరిటీ సిబ్బందే హంతకుడిగా మారిన వేళ, అసలు గేటెడ్ కమ్యూనిటీల్లో భద్రత స్థాయి ఎంత అనే తీవ్రమైన ప్రశ్న సమాజం ముందు నిలిచింది. ఈ భయానక ఘటనలో నిందితుడైన విక్రమ్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డును అక్టోబర్ 9నే విధుల నుంచి తొలగించినప్పటికీ, అతడు ఎటువంటి అడ్డంకులు లేకుండా సులభంగా కమ్యూనిటీ లోపలికి ప్రవేశించి ఈ దారుణానికి పాల్పడ్డాడు. పండగ వాతావరణంలో ఆడుకుంటున్న చిన్నారిని టార్గెట్ చేసి కిడ్నాప్ చేయడం, అనంతరం హతమార్చడం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడిని వేగంగా పట్టుకోగలిగినప్పటికీ, ఆ సాంకేతిక పరిజ్ఞానం నేరం జరగడానికి ముందే అడ్డుకోలేకపోయిందనే చేదు నిజం వ్యక్తమవుతోంది. అనధికార వ్యక్తుల ప్రవేశాలను అడ్డుకోవడానికి ఈ కమ్యూనిటీ గేట్లు బ్యారియర్లుగా పనిచేస్తున్నప్పటికీ, లోపల పనిచేసే సిబ్బంది, డొమెస్టిక్ వర్కర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, మాజీ ఉద్యోగుల నుంచే నిజమైన ముప్పు పొంచి ఉన్నప్పుడు ఈ భద్రతా వ్యవస్థలు ఎంతవరకు సరిపోతాయనేది పెద్ద ప్రశ్నగా మారింది. కేవలం గేటెడ్ కమ్యూనిటీల పేరుతో లక్షలాది రూపాయల మెయింటెనెన్స్ చార్జీలు, అధిక ధరలు చెల్లించి నివసించే నివాసితుల ప్రాణాలకు నిజమైన రక్షణ ఎక్కడ ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ దారుణం అనేక ప్రాథమిక భద్రతా లోపాలను వేలెత్తి చూపుతోంది. సెక్యూరిటీ ఏజెన్సీలు నియమగ్నం చేసే సిబ్బంది బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ సరిగ్గా చేస్తున్నాయా లేదా? ఉద్యోగం నుంచి తొలగించిన వారి డిజిటల్, ఫిజికల్ యాక్సెస్ అనుమతులను తక్షణమే ఎందుకు రద్దు చేయడం లేదు? తొలగించిన సిబ్బంది సమాచారాన్ని గేటు వద్ద ఉండే ఇతర గార్డులకు ఎందుకు అప్‌డేట్ చేయడం లేదు? అనే విషయాల్లో యాజమాన్యాల బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సీసీ కెమెరాలు అమర్చినంత మాత్రాన భద్రత లభించదని, మనుషుల ప్రవర్తన, పర్యవేక్షణే ప్రధానమని ఈ ఘటన రుజువు చేసింది. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు , బిల్డర్లు, కమ్యూనిటీ పాలకవర్గాలు ఇకనైనా కంటితుడుపు భద్రతా చర్యలను పక్కనబెట్టి కఠినమైన ప్రామాణిక నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం కనిపిసతోంది. తి సెక్యూరిటీ గార్డ్, పనిమనిషి, సర్వీస్ ప్రొవైడర్ల వివరాలను స్థానిక పోలీసు స్టేషన్లలో తప్పనిసరిగా నమోదు చేయించాలి. విధుల్లోంచి తొలగించిన సిబ్బంది సమాచారాన్ని కమ్యూనిటీ యాప్‌లలో తక్షణమే డిసేబుల్ చేయడంతో పాటు, గేట్ మైంటెనెన్స్ సిబ్బందికి బయోమెట్రిక్ ప్రొఫైల్స్ ఇచ్చేలా కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉంది. భద్రతా వలయాలు ఉన్నాయని నమ్మే సముదాయాల్లో నివసించే చిన్నారులు, మహిళలు, వృద్ధులకు పూర్తిస్థాయిలో భద్రత లభించినప్పుడే ఇటువంటి ఘోరాలు పునరావృతం కాకుండా ఉంటాయి. కౌకూర్ ఘటన విలాసవంతమైన కమ్యూనిటీల భద్రతా లోపాలపై అందరి కళ్లనూ తెరిపించిన ఒక చేదు హెచ్చరిక.

# భయపడొద్దు, పెట్టుబడులు పెట్టండి ...

- మొదటి పేజీ తరువాయి

సహకారం అవసరమన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతోనే 2025లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

**తెలంగాణను మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు.**

**CURE:** ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతంలో ఐటీ, సేవారంగం, అత్యాధునిక సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రాధాన్యం.

**PURE:** ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాల అభివృద్ధి.

**RARE**: గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కల్పన.

ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దాన్ని 10 శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. చార్మినార్ తర్వాత హైదరాబాద్‌లో వ్యాపార అభివృద్ధికి హైటెక్ సిటీ మరో కీలక కేంద్రంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. నూతన పారిశ్రామిక విధానంలో భాగస్వాములు కావాలని వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని సీఎం అన్నారు. తెలంగాణలో మహిళలకు రూ.61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణలో మహిళలను యజమానులుగా ప్రోత్సహిస్తున్నామని వివరించారు. యువతతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని, మంచి విధానాలను కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు కలిసి కట్టుగా ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు ఉన్న 400 ఏళ్ల కాస్మోపాలిటన్ సంస్కృతిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. యువత, మహిళలు పారిశ్రామిక రంగంలోకి ఎక్కువగా రావాలని పిలుపునిచ్చారు. సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుండగా, ప్రారంభోత్సవంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# దసరాకు 7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక బస్సుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్‌కు 3,533 బస్సులు కేటాయించారు. హైదరాబాద్ జోన్‌కు 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు 1,312 బస్సులు నడుస్తాయి. వీటితో పాటు నల్గొండకు 815, మహబూబ్‌నగర్‌కు 645, రంగారెడ్డి రీజియన్‌కు 440, మెదక్‌కు 255 బస్సులు ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి అక్టోబరు 16న 1,354, 17న 1,211 బస్సులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు బయలుదేరనున్నాయి. ప్రయాణికుల కోసం హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్‌బీ నగర్, కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి వంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పందిళ్లు, తాగునీరు, మొబైల్ టాయిలెట్ల వంటి సౌకర్యాలను కల్పించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణికులు ముందుగానే టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై బీజేపీ ఫోకస్

- మొదటి పేజీ తరువాయి

పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. మరోవైపు నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం కోసం పీఆర్‌టీయూ నేత భిక్షంగౌడ్, పుల్లారావు యాదవ్, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పోటీ పడుతున్నారు. రాష్ట్ర నాయకత్వం కమిటీల నివేదికలను పరిశీలించి, ప్రతి స్థానానికి ముగ్గురి పేర్లతో ఒక జాబితాను సిద్ధం చేసి జాతీయ నాయకత్వానికి పంపనుంది. దసరా పండుగ తర్వాత తుది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ వ్యూహం ప్రకారం, ఒక స్థానాన్ని ఓపెన్ కేటగిరీకి, మరొకటి బీసీ వర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు మార్చి 2027లో ఎన్నికలు జరగనున్నాయి.

# మళ్లీ ఈ జిల్లాలో వలసలు మొదలైనయి

- మొదటి పేజీ తరువాయి

పనిచేస్తున్నడు. కేశవ్ ఉండనే ఉన్నారు.. అలంపూర్ ఎమ్మెల్యే మీ పక్కనే ఉన్నారు. ఏ ఆపద వచ్చినా మీకు ఎమ్మెల్యే తయారుగా ఉండనే ఉన్నడు. ఒక్క ఏడాది ఏడాదిన్నర కష్టపడండి. మీ అందరినీ కాపాడుకునే బాధ్యత మాది. ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా మేమంతా మీకు అండగా ఉంటాం. మిమ్మల్నందరినీ కాపాడుకునే బాధ్యత మాది.. కచ్చితంగా గద్వాల్‌లో మీ అందరు కోరుకున్న నాయకుడినే ఎమ్మెల్యేగా ఎన్నుకుందాం.. దగ్గరుండి గెలిపించుకుందాం. తప్పకుండా మీ అందరి కష్టాలు తీర్చే బాధ్యత మన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తీసుకుందామన్నారు.

# 24న హైదరాబాద్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ...



**హైదరాబాద్ అక్టోబరు 14:**ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ వేదికగా ఈ సభను నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని పార్టీ నేతలు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ నాయకత్వం, సుమారు ఒక లక్ష మంది ప్రజలతో సభను విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని సమాచారం. ఢిల్లీలో ఇండీ కూటమి ఆందోళన కోసం తెలంగాణ కాంగ్రెస్ వెళ్లి అక్కడ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న కీలక సమావేశాలకు హాజరవుతూ సర్ ప్రక్రియతో పాటు సీఈసీకి వ్యతిరేకంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఆందోళనలపై చర్చలు జరుపుతున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించేంత వరకు తమ పోరాటం ఆగదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇదివరకే తెలిపారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ నివాసంలో మంగళవారం నిర్వహించిన భేటీలో ఈ విషయంపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. సీఈసీ వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలో కోట్లాది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆరోపించారు. గతంలో బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓట్లు తొలగించిన తరువాత బీజేపీ అక్కడ విజయాలు సాధించిందని ఆరోపించారు. మహారాష్ట్రలోనూ గెలిచే అవకాశం లేని అభ్యర్థులు విజయాలు సాధించారని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లతో పాటు పేదలు, దళితుల ఓట్లు, కొన్ని వర్గాలు ఓట్లను ా×= ప్రక్రియ సాకుతో తొలగించి లబ్ధి పొందుతున్నారని మమహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసనల వేదికల జాబితా నుంచి తొలగించడాన్ని కాంగ్రెస్ సహా ఇండీ కూటమి తీవ్రంగా తప్పుపట్టింది. ప్రశాంత వాతావరణంలో నిరసనలు తెలుపుతుంటే, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నారన్న కారణంగా అరెస్టులు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. సర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో అక్రమంగా తొలగించిన ఓట్ల వివరాలను వెల్లడిస్తానని, వేదిక ఎక్కడో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చాలెంజ్ చేయగా.. తాను ఛాలెంజ్ స్వీకరించానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు చెప్పడంతో సర్ వివాదం మరింత ముదురుతోంది.

# కుమార్తెపై లైంగిక వేధింపులు..

### చెట్టుకు కట్టేసి భర్తను హతమార్చిన భార్య

**సిద్ధిపేట:**అక్కన్నపేట మండలం, సేవాలాల్ తండాలో భర్తను భార్య హతమార్చింది. బానోతు రాజేశ్వరి(33)కి గతంలో పెళ్లి అవ్వగా.. భర్త చనిపోవడంతో కుమార్తెను పోషిస్తూ జీవనం కొనసాగించింది. తరువాత జనగామకు చెందిన భగవాన్‌తో రెండో పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలతో పాటు ఓ కుమారుడు ఉన్నారు. రాజేశ్వరి మొదటి భర్త ద్వారా జన్మించిన కుమార్తె హుస్నాబాద్‌లోని కేజీబీవీలోచదువుకుంటోంది. అయితే.. భగవాన్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని తల్లికి బాలిక చెప్పింది. ఈ విషయంపై భర్తను రాజేశ్వరి ప్రశ్నించింది. ఈ విషయంపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. అక్టోబర్ 11న వివాదం పరిష్కరించేందుకు భగవాన్‌ను రాజేశ్వరి బంధువులు పిలిపించారు. ఈ క్రమంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో.. భగవాన్‌కు చెట్టుకు కట్టేసి రాజేశ్వరి బంధువులు దేహశుద్ధి చేసారు. ఆపై కర్ర, ఇనుప రాడ్‌తో బలంగా తలపై కొట్టడంతో, భగవాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. బానోతు రాజేశ్వరి, దాడి చేసిన బంధువుల్ని అరెస్ట్ చేలఆరు.।

## నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దంటూ సీఎంపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు

**: గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్**

**డిండి ప్రాజెక్టుకు నీళ్లు కేటాయించవద్దని అధికారులు చెప్పారని గుత్తా ఆగ్రహం**

**ప్రాంతాల మధ్య భేదాలు చూపొద్దని ప్రభుత్వానికి సూచన**

**నల్గొండ జిల్లాలో 7 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోందని వెల్లడి**



తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు సాగునీరు అందకుండా అడ్డుకునేందుకు కొందరు అధికారులు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నల్గొండలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈమేరకు ఆవేదన వ్యక్తం చేశారు.నీళ్లన్నీ పాలమూరుకే కేటాయించాలని, డిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వొద్దని కొందరు వాదించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. “డిండికి నీళ్లు కేటాయించవద్దని అనడం ఏంటి? నల్గొండకు నీళ్లు ఎలా ఇస్తారని సీఎంపై అధికారులు ఒత్తిడి తేవడం ఏంటి?” అని సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గకూడదని, ప్రాంతాల మధ్య వివక్ష చూపకుండా పాలకులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం నల్గొండ జిల్లాలో కేవలం 7 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని గుత్తా గుర్తుచేశారు. మరోవైపు, పాలమూరు ప్రాంతంలో 25 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు ప్రారంభించినప్పటికీ, వాటికి నీటి వనరులపై స్పష్టత లేదని అన్నారు. ఈ వివాదానికి ముగింపు పలికేందుకు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు.

## ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత నివ్వడం అభినందనీయం

**- మంత్రి శ్రీధర్ బాబు**



ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ నూతన యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నగరానికి చెందిన స్టార్టప్ కంపెనీ ఎస్ కే రైడో ప్రత్యేక భద్రతా ప్రమాణాలతో రూపొందించిన హైలో యాప్ ను సంస్థ నిర్వాహకులు శ్రీకాంత్ మహర్షి లతో కలిసి ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో సేవలందిస్తున్న సంస్థల తో పోటీపడే విధంగా యాప్ ను రూపొందించడం గర్వకారణం అని అన్నారు. స్థానిక స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వం, ప్రజల నుంచి ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇతర యాప్ ల లో లేని ప్రత్యేక ఫీచర్స్ ను తమ యాప్ లో చేర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. రాపిడ్ ఎస్ ఓ ఎస్, సైలెంట్ అలర్ట్ లతో పాటు అనుకోని సందర్భాలలో ప్రయాణిస్తున్న వాహనం చెడిపోతే ప్రత్యేక వాహనంలో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు.

## సర్ పై సుప్రీంకోర్టులో ఒవైసీ పిటిషన్



ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ) ప్రక్రియను ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి సరైన ప్రక్రియ పాటించకుండా పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆయన తన పిటిషన్‌లో తీవ్ర ఆరోపణలు చేశారు. ఒవైసీ తరఫున న్యాయవాది నిజాముద్దీన్ పాషా వాదనలు వినిపించారు. ఈ అంశంపై దాఖలైన ఇతర పిటిషన్లతో కలిపి తమ పిటిషన్‌ను కూడా గురువారం విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని కోరారు. ఈ అభ్యర్థనను పరిశీలిస్తామని, సంబంధిత కేసులతో కలిపి విచారణ జాబితాలో చేర్చే అంశాన్ని చూస్తామని సీజేఐ తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తక్షణమే స్టే విధించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ఫారం-6 దరఖాస్తులకు సంబంధించి మ్యాపింగ్ వంటి నిబంధనలు ఓటర్లకు భారంగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఇదే అంశంపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒవైసీ పిటిషన్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు రేపు విచారించనుంది.

## డ్రైవింగ్ చేస్తూ సినిమా చూస్తున్న ఆటో డ్రైవర్ వీడియోపై వీసీ సజ్జనార్ స్పందన

**హైదరాబాద్ అక్టోబరు 14 :**డ్రైవింగ్ చేస్తూ సినిమా చూడటం, చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకోవడం వంటి నిర్లక్ష్యపూరిత చర్యలపై హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఓ ఆటో డ్రైవర్ ఒకేసారి రెండు ఫోన్లు వాడుతూ, చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకుని సినిమా చూస్తూ వాహనం నడుపుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ డ్రైవర్‌ను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఒక నెటిజన్ పంపిన ఈ వీడియోపై సజ్జనార్ తన ‘ఎక్స్’ ఖాతాలో స్పందించారు. “రెండు కళ్లకు ఎదురుగా రెండు ఫోన్లు, ఒక దాంట్లో నావిగేషన్, మరో దాంట్లో సినిమా, చెవులకు పెద్ద హెడ్‌ఫోన్లు. ఇది చూడటానికి గేమింగ్ విన్యాసంలా ఉన్నా, ప్రయాణికుల పాలిట నడుస్తున్న మృత్యుశకటం” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.డ్రైవింగ్ సమయంలో క్షణకాలం దృష్టి మళ్లినా ఘోర ప్రమాదాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. ఇలా సినిమా చూస్తూ వాహనం నడపడం కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదని, క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం ఇది ‘ప్రమాదకర డ్రైవింగ్’ కిందకు వస్తుందని, దీనికి భారీ జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వినోదం కోసం ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టవద్దని, ఆటోను థియేటర్‌గా మార్చి జీవితాలకు ‘ది ఎండ్’ కార్డు వేయొద్దని ఆయన హెచ్చరించారు.ఈ విషయంలో ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాలని సజ్జనార్ సూచించారు. డ్రైవర్ ఫోన్ చూస్తున్నా, హెడ్‌ఫోన్లు పెట్టుకున్నా మౌనంగా ఉండవద్దని, వెంటనే ప్రశ్నించి వారించాలని కోరారు. వారు వినని పక్షంలో డయల్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ క్రమంలో, వీడియోలో కనిపించిన టీజీ15యూ2657 నంబర్ గల ఆటో డ్రైవర్‌ను గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులను ఆదేశించినట్లు సజ్జనార్ వెల్లడించారు

# మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం...

**హైదరాబాద్ అక్టోబరు 14 :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనులు వేగం పుంజుకుంటున్నాయి. ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు అత్యంత ముఖ్యమైన జనరల్ కన్సల్టెన్సీ (జీసీ)ల నియామక ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం ఏడు కారిడార్లలో తొలి దశలో నాలుగు కీలక మార్గాలకు జీసీలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు.మొత్తం రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు జరగనున్నాయి. ఇందులో భాగంగా రాయదుర్గం-కోకాపేట (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), ఎల్బీనగర్-హయత్?నగర్ (7.1 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.) కారిడార్ల పనుల పర్యవేక్షణ కోసం రెండు నెలల క్రితం టెండర్లు పిలిచారు. అయితే, ఆశించిన స్థాయిలో కంపెనీలు ముందుకు



రాకపోవడంతో టెండర్ల గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నాలుగు కారిడార్లకు జీసీల నియామకం పూర్తయితే పనుల్లో గణనీయమైన పురోగతి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.నిర్మాణ పనుల్లో జీసీల పాత్ర అత్యంత కీలకం. ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన, పనుల నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలతో సమన్వయం చేయడం వీరి ప్రధాన బాధ్యత. నిర్మాణ సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ, ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు హెచ్ఎంఆర్ఎల్‌కు నివేదించాల్సి ఉంటుంది. జీసీల ఎంపికను ‘క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్’ (క్యూసీబీఎస్) పద్ధతిలో చేపట్టనున్నారు. అంటే, సంస్థల గత పనితీరు, సాంకేతిక సామర్థ్యం, నాణ్యతతో పాటు వారు కోట్ చేసిన వ్యయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ఎంపిక చేస్తారు.మరోవైపు, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పాతబస్తీ మెట్రో కారిడార్ (ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట) పనుల్లో ప్రధాన అడ్డంకి అయిన భూసేకరణ దాదాపుగా కొలిక్కి వచ్చింది. గతంలో అలైన్‌మెంట్‌లో మార్పుల కారణంగా అవసరమైన ఆస్తుల సంఖ్యను 1,400 నుంచి 888కి తగ్గించారు. ఇప్పటివరకు ఇందులో 833 ఆస్తులను సేకరించగా, మిగిలిన 55 ఆస్తుల సేకరణను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మార్గంలో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యమిస్తున్నారు. తొలగించిన ప్రతీ చెట్టుకు బదులుగా వేరే ప్రాంతంలో ఆరు మొక్కలు నాటాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# ఓవైపు విద్యుత్ కొరత.. మరోవైపు అదనపు బిల్లుల భారం

**హైదరాబాద్ అక్టోబరు 14:** తెలంగాణలో విద్యుత్ సంక్షోభం, మరోవైపు ట్రూ-అప్ చార్జీల భారం రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. మండుతున్న ఎండలు, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలో పెరిగిన విద్యుత్ అవసరాలు సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరగా, అక్కడక్కడా అప్రకటిత విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ సమస్యలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ చార్జీలను వ్యవసాయేతర వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నారు. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా సవాలుగా మారింది.2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ కొనుగోళ్లు, అదనపు వ్యయాలు, ఆదాయ లోటుల సర్దుబాటులో భాగంగా తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) మొత్తం రూ.7,635.22 కోట్ల ట్రూ-అప్ చార్జీల వసూలుకు అనుమతించినట్లు సమాచారం. ఇందులో వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించనుండగా, మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర వినియోగదారుల నుంచి దశలవారీగా వసూలు చేయనున్నారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అదనపు విద్యుత్ బిల్లుల భారం మరింత భారంగా మారే అవకాశం ఉంది.విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను కొనసాగించేందుకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అవసరమైన విద్యుత్‌ను బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయడంతో పాటు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై దృష్టి సారిస్తోంది. ఎత్తిపోతల పథకాలకు పీక్ అవర్స్‌కు బదులుగా ఆఫ్-పీక్ సమయాల్లో విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం, నగరాల్లో సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచడం వంటి చర్యలను అమలు చేయాలని భావిస్తోంది.విద్యుత్ సమస్యలను అస్త్రంగా చేసుకుని ప్రతిపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపిస్తోంది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందిస్తూ గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన డిస్కంల బకాయిలు, ఆర్థిక సమస్యలే ప్రస్తుత పరిస్థితికి కారణమని వివరిస్తోంది. అయితే గత ప్రభుత్వాలపై విమర్శలు చేయడం కంటే ప్రస్తుత సమస్యలకు పరిష్కారం చూపించడమే ముఖ్యమని ప్రజలు భావిస్తున్నారు.దీర్ఘకాలికంగా విద్యుత్ కొరతను అధిగమించేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మిగిలిన యూనిట్ల పనులను వేగవంతం చేయడం, సౌర విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రోత్సహించడం వంటి చర్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వ్యవసాయ విద్యుత్‌కు సంబంధించిన బకాయిలను డిస్కంలకు సకాలంలో చెల్లించడం ద్వారా పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని భావిస్తోంది.ఒకవైపు నిరంతరాయ విద్యుత్



సరఫరా కల్పించాల్సిన బాధ్యత, మరోవైపు వేల కోట్ల రూపాయల ట్రూ-అప్ చార్జీలను ప్రజలపై మోపాల్సిన పరిస్థితి.. ఈ రెండింటి మధ్య రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందికరమైన పరీక్షను ఎదుర్కొంటోంది. విద్యుత్ బిల్లుల భారం వినియోగదారుల్లో అసంతృప్తిని పెంచే అవకాశం ఉండగా, కోతలు కొనసాగితే ప్రజాగ్రహం మరింత పెరిగే ప్రమాదం ఉంది. రాబోయే పండుగలు, వ్యవసాయ సీజన్లలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడంతో పాటు అదనపు చార్జీల విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వగలిగితేనే ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలదు. లేకుంటే విద్యుత్ కష్టాలు, ట్రూ-అప్ భారం రాజకీయంగా కాంగ్రెస్ సర్కార్‌కు పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది.

# వ్యక్తిగత శత్రువులు .. రాజకీయాల్లో ప్రత్యర్థులు

**హైదరాబాద్ అక్టోబరు 14:**తెలంగాణ రాజకీయాల్లో రోజురోజుకూ ప్రజా సమస్యల ప్రాతిపదికన జరగాల్సిన చర్చలు కనుమరుగవుతూ, వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హనన డిజిటల్ దాడులే ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు, ప్రజా విధానాలపై ఆరోగ్యకరమైన విమర్శలు ఉండటం సహజం. అయితే, ప్రస్తుత తెలంగాణ రాజకీయ వాతావరణం ప్రజా సమస్యలను పక్కనపెట్టి, నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆరోగ్యం, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న క్యారెక్టర్ అస్సాసినేషన్ సంస్కృతికి అద్దం పడుతోంది.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అస్వస్థత, జ్వరం కారణంగా రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటున్నట్లు, అందుబాటులో ఉండటం లేదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే, ఒక నాయకుడి అనారోగ్యంపై సానుభూతి ప్రదర్శించాల్సింది పోయి, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, సోషల్ మీడియా విభాగం నేతలు దాని వెనుక ఏదో రహస్య కారణం ఉందంటూ కథనాలు అల్లడం మొదలుపెట్టారు. దర్యాప్తు సంస్థల భయం వల్లే ఆయన అనారోగ్యం డ్రామా ఆడుతున్నారంటూ రకరకాల ఊహాగానాలతో ప్రచారం చేయడం రాజకీయ నైతికత ఏ స్థాయికి దిగజారిందో చాటిచెప్పింది.అదే సమయంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బిఆర్ఎస్ సానుభూతిపరులు, కాంగ్రెస్ వ్యతిరేకులు డిజిటల్ హ్యాండిల్స్ సాగిస్తున్న ప్రచారం కూడా హద్దులు దాటుతోంది. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, మార్ఫింగ్ ఇమేజ్‌లు, వికృతమైన కంటెంట్‌ను వ్యాప్తి చేయడం పరిపాటిగా మారింది. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారంటూ ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లలో పలు కేసులు సైతం నమోదయ్యాయి. న్యాయపరమైన చర్యలు హెచ్చరిస్తున్నప్పటికీ, డిజిటల్ వేదికలపై వైరం ఏమాత్రం తగ్గడం లేదు.ఈ రకమైన డిజిటల్ యుద్ధానికి ప్రధాన కారణం ఇరు పార్టీల సోషల్ మీడియా ఆర్మీలు నిర్వహిస్తున్న శైలేనని భావిస్తున్నారు. యూట్యూబ్ ఛానెళ్లు, ఎక్స్ , ఫేస్‌బుక్ , వాట్సాప్ గ్రూపుల ద్వారా కంటెంట్‌ను వైరల్ చేసే క్రమంలో లైకులు, వ్యూస్, రాజకీయాధిపత్యం కోసం ప్రత్యర్థులపై అత్యంత నీచమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. పాలనాపరమైన లోపాలు, విద్యుత్



సంక్షోభం, నిరుద్యోగం, ధరణి లేదా హైడ్రా వంటి ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చోట, నాయకుల వ్యక్తిగత బలహీనతలు లేదా వ్యక్తిగత జీవితాలే డిజిటల్ వేదికల్లో ప్రధాన అంశాలుగా మారుతున్నాయి. తెలంగాణ సమాజం చైతన్యవంతమైన రాజకీయ పోరాటాలకు నిలయం. ఉమ్మడి రాష్ట్రంలో హుందాగా సాగిన సిద్ధాంత రాద్ధాంతాలు, హక్కుల పోరాటాల స్థానంలో ఇప్పుడు క్షుద్ర రాజకీయాలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు తెస్తోంది. నాయకుల మధ్య శత్రుత్వం కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా వ్యక్తిగత కక్ష సాధింపుగా రూపాంతరం చెందుతుండటంతో, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పరస్పరం దాడులకు తెగబడే వాతావరణం ఏర్పడుతోంది. ఈ ధోరణికి తక్షణమే అడ్డుకట్ట పడకపోతే, ప్రజా సమస్యలు గాలికి కొట్టుకుపోయి కేవలం బురదజల్లుడు రాజకీయాలే రాజ్యమేలుతాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. తమ పార్టీ సోషల్ మీడియా విభాగాలను అదుపులో ఉంచుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత అగ్రనాయకత్వానిదే. వ్యక్తిగత దూషణలను, వికృతమైన డిజిటల్ పోస్టులను ఖండిస్తూ సీనియర్ నేతలు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పుడే తెలంగాణ రాజకీయాల్లో పోగొట్టుకున్న హుందాతనాన్ని మళ్లీ పునరుద్ధరించడం సాధ్యమవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో ఎస్సైకి తీవ్ర గాయాలు..

**నల్లగొండ:**మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సై సతీష్ కు రోడ్డు ప్రమాదంతో తీవ్ర గాయాలు అయ్యాయి. నేరేడుచర్ల వద్ద బైక్ అదుపుతప్పి అయన కింద పడడంతో తీవ్ర గాయాలపాలైయారు. ముందు మిర్యాలగూడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించారు. తరువాత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.

## పోలీసులతో గొడవ.. తన బైక్‌కే నిప్పంటించిన వాహనదారుడు

**హైదరాబాద్:**ట్రాఫిక్ పోలీసులతో గొడవ జరిగింది. కొపంతో యువకుడు తన బైకు కే నిప్పంటించాడు. ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన జరిగింది. వాహన తనిఖీల్లో తనకు వాహన పత్రాలు లేకపోవడంతో పోలీసులతో సదరు యువకు గు అజామ్ వాగ్వాదానికి దిగాడు. ఎస్ఐతో గొడవ తర్వాత బైక్‌కు నిప్పంటించాడు. మంటల్లో బైకు పాక్షికంగా దగ్ధమైయింది. స్థానికుల సాయంతో పోలీసులు మంటలు ఆర్పివేపసారు.ల

## వల్లూరు -నార్సింగ్ జాతీయ రహదారిపై లారీ బోల్తా

**రెండు కిలోమీటర్ల మేర భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**మెదక్ జిల్లా:**వల్లూరు నార్సింగి జాతీయ రహదారిపై ఒక లారీ బోల్తా పడింది. దాంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఆగిపోయింది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, జాతీయ రహదారుల శాఖ అధికారులు ఇంకా సహాయక చర్యలు ప్రారంభించలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేసారు.

## కూరగాయలు కొంటూ.. కుప్పకూలి వ్యక్తి మృతి

**సూర్యాపేట:** చిలుకూరు మండలం బెతవోలులో విషాద ఘటన జరిగింది. కూరగాయలు కొనేందుకు మార్కెట్‌కు బెజవాడ శ్రీనివాస్ కుప్పకూలి కింద పడిపోయాడు. గ్రామస్తులు వెంటనే స్పందించి శ్రీనివాస్‌కు సీపీఆర్ చేసారు.కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి.

వార్తాతరంగాలు

గురువారం 15 అక్టోబర్ 2026

# మహిళల అభ్యున్నత కోసం కృషి చేస్తున్న నాయకుడు సీఎం

**మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలి...**

**అన్ని రంగాలలో మహిళలు కూడా రాణించాలి**



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 14(స్కై న్యూస్):**గద్వాల నియోజకవర్గం లో మల్దకల్ మండలం పరిధిలో అమరవాయి గ్రామం నందు నూతన మహిళా సమైక్య బిల్డింగ్ (భవనం ) మరియు గ్రామ విధిదీపాలను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే కి సర్పంచ్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.నూతన మహిళా సమైక్య భవనం ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.గ్రామంలోని వీధిదీపాలను ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా నేతోని పల్లి గ్రామంలో నూతన జిపి బిల్లింగ్ మహిళా సమైక్య భవనం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే చేతులు మీదుగా మహిళలకు నాయకురాలు 9 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళలకు మహిళ సమైక్య ఏర్పాటు చేసుకొని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క మహిళ మహిళా సమైక్యాలు సభ్యురాలుగా ఉండాలి. మహిళాలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం వడ్డీ లేకుండా మహిళలకు రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని మొట్టమొదటి మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో మహిళా సమైక్య భవనం ప్రారంభం సంతోషకరమైన తెలిపారు.ప్రతి మహిళలు మహిళా సంఘాలలో సభ్యురాలుగా ఉండి ఆర్థికంగా బలోపితం కావాలని ప్రభుత్వం ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సమాఖ్య భవనంలో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవాలి అని తెలపారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే గ్రామం నియోజకవర్గ, జిల్లా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడు గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు గ్రామంలో ఎప్పటి వరకు రోడ్ల నిర్మాణంలో చేయడం జరిగింది.ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం ప్రపంచం మొత్తం నీటి సమస్య ఉంది కాబట్టి రైతులు తక్కువ నీటిని ఉపయోగించి పంటలను వేసుకోవాలి పంటలను వేయరాదని సూచించారు అదేవిధంగా రైతులు నీటిని వృధా చేయరాదని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటిలో అర్హులైన లబ్ధిదారులకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లులు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, నాయకులు విక్రం సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రతాప్, సురేందర్ రెడ్డి, రంజిత్, మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణ రెడ్డి,తిమ్మారెడ్డి, మహేష్, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతుల కన్నీళ్లకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**కుట్రలు మానుకొని సమస్యలపై దృష్టి సారించాలి**





**నాగర్ కర్నూల్ తిమ్మాజీపేట అక్టోబర్ 14( స్కైన్యూస్)** రాష్ట్ర ప్రభుత్వానికి రైతులను ఆదుకోవడంలో ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే నేడు రాష్ట్రంలో రైతులు విద్యుత్ సమస్య ఎదుర్కొంటూ పంటలు ఎండిపోతుంటే రైతులు పెడుతున్న కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విరుచుకుపడ్డారు బుధవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికొచ్చిన పంట ఎండిపోతుంటే రైతులు తల్లడిల్లుతూ ఆందోళన చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారుకు చీమకుట్టినట్టైనా లేదని రైతుల ఉసురు తగలక తప్పదని మండిపడ్డారు. పంటలను కాపాడేందుకు వ్యవసాయానికి నిరంతరంగా 24 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని వెంటనే వాటిని నెరవేర్చాలని కోరారు ఎన్నికల ముందు ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం రైతులకు 6 గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయడం లేదని దీనివల్ల సాగునీరు అంతక పంటలు ఎండిపోతున్నాయని వివరించారు అన్నదాతలు ఎన్నో అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి వ్యవసాయాన్ని సాగు చేసుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పంటలు చేతికి అందకుండా పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు అందడం లేదని అన్నారు. పంటలు ఎండిపోయిన తర్వాత పరిహారం ప్రకటిస్తారా అంటూ నిలదీశారు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని హెచ్చరించారు. రాజకీయాలపై ఉన్న దృష్టి పాలకులకు రైతుల సమస్యలపై లేదని సబ్బండ వర్గాలు సమస్యలలో జీవనం సాగిస్తుంటే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారని పాలకులపై మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించామని రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేసి వారి ఖాతాలో డబ్బులను జమ చేయడం జరిగిందని పంట పొలాల వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిరంతర విద్యుత్ అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నేతలు రైతులు పాల్గొన్నారు

## ఇందువాసిలో బాధిత కుటుంబాలకు హరీశ్‌రావు భరోసా



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 14(స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలం,ఇందువాసి గ్రామంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు పరామర్శించి భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, వారి కష్టాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యతలను బాసు అనుమంతు నాయుడుకు అప్పగించారు. బాధితులకు అండగా నిలిచి, అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

## కొందుర్గులో ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 14 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో రఘునాథ్ గౌడ్ నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ కన్వెన్షన్ అండ్ బ్యాంకెట్ హాల్‌ను ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కొందుర్గు మండల కేంద్రంలో పట్టణ స్థాయికి తగిన విధంగా ఆధునిక సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ హాల్ ద్వారా స్థానిక ప్రజలు తమ కుటుంబ, సామాజిక శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కన్వెన్షన్ హాల్‌ను నిర్మించిన రఘునాథ్ గౌడ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ, కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, మహాదేవ్‌పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, విశ్వనాథ్‌పూర్ సర్పంచ్ శ్రీలత రాములు, మాజీ సర్పంచులు జనార్దన్ గౌడ్, గోపాల్ నాయక్, కొందుర్గు ఉపసర్పంచ్ చంద్రశేఖర్, ఉత్తరాస్‌పల్లి ఉపసర్పంచ్ అలీం భాయ్, నాయకులు వసూరి, విజయ్, నవీన్, నవాజ్ రెడ్డి, వెంకటేష్, అనంత రాములు, లింగం, లక్ష్మణ్, శ్రీకాంత్, నర్సింహులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా వాసవి మాత దర్శనం...

**అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ ఆకట్టుకున్న దాండియా నైట్**





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14( స్కై న్యూస్):**జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో 56వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు బుధవారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి నాలుగవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి మాత అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. దంపతులు అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష అభిషేక పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ పట్టణ అధ్యక్షులు బిల్లా కంటి హరిబాబు ఆలయ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య తో పాటు నిర్వాహకులు పూర్ణకుంభంతో దంపతులకు స్వాగతం పలికారు అనంతరం ఉత్సవ విగ్రహానికి సామూహిక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వడంతో వందలాది మంది ఆర్యవైశ్యులు వివిధ అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవ విగ్రహాలకు గణపతి సుబ్రహ్మణ్యం దుర్గా సరస్వతి లక్ష్మీ హోమాలతో పాటు లఘు పూర్ణాహుతి మహానీరాజనం సమర్పించారు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరిబాబు ఆలయ అధ్యక్షులు అంజయ్యలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 56 నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరుగుతుందని ప్రతినిత్యం సాయంకాలం పూజా కార్యక్రమాలతో భజన మండలి ఆధ్వర్యంలో బజన కార్యక్రమాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సాయంకాలం పట్టణ మహిళా సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించి నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు బాదం సునీత కార్యదర్శి మాధవి తో పాటు అనేకమంది మహిళలు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్కు చెందిన శ్వేతా నాయకత్వంలో బతుకమ్మ సంబరాలు దాండియా కార్యక్రమం ఆకట్టుకుంది మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ రాత్రి అల్పాహార పంపిణీ చేపట్టారు

## నూతన గృహప్రవేశానికి హాజరై దంపతులకు ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా (స్కై న్యూస్):** కొందుర్గు మండలం బైరంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు చిన్నబిక్కి ప్రసాద్, రమాదేవి దంపతుల నూతన గృహప్రవేశ వేడుకకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దంపతులను శాలువాతో సత్కరించి, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. వేడుకకు వచ్చిన గ్రామస్థులను పేరుపేరునా పలకరిస్తూ వారితో ఫోటోలు దిగారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ వారి సంతోషాల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ తుమ్మలపల్లి అనిత, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ లో ఘనంగా దసరా ఉత్సవాలకు సన్నాహాలు



**ఆమనగల్లు, అక్టోబర్ 14(స్కై న్యూస్):**అమనగల్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. ఆమనగల్ పట్టణంలో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు జరుగుతాయని, ఈ ఉత్సవాలను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాగిళ్ల జగన్, అనుష శ్రీశైలం, ఎనుమల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కో–ఆప్షన్ సభ్యులు అల్లాజీగౌడ్, ఖండే భాస్కర్, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట నియోజకవర్గంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**అచ్చంపేట:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం నల్లమల ప్రాంతంలోని మన్ననూర్ గ్రామ సమీపంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లింగమయ్య దర్శనం: మన్ననూర్ సమీపంలో వెలసిన లింగమయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళి: ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన





కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బస్టాండు సముదాయం ప్రారంభం: ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించే లక్ష్యంతో నిర్మించిన నూతన బస్టాండు సముదాయాన్ని ఉప ముఖ్యమంత్రి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ నేతల సన్నాహక సమావేశం

**అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు కావాలి**

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**



**రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 14 (స్కై న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, అర్హులైన పట్టభద్రులను గుర్తించి నమోదు చేయించడం, వారిలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో విస్తృత ప్రచారం చేపట్టి, ఓటరు నమోదు విధానంపై పట్టభద్రులకు అవసరమైన సమాచారం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ రఘు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయి

**– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, అక్టోబర్ 14 (స్కై న్యూస్):**ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి సౌభాగ్యాలకు, ఐక్యతకు దోహదపడతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ, గజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం చాలా శుభపరిణామమన్నారు. ఆధ్యాత్మిక చింతన ప్రజలను సన్మార్గంలో నడిపిస్తుందని, యువతలో నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ఐక్యత, సోదరభావం పెరుగుతుందని పేర్కొన్నారు. గౌరిపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్యాణ్, గీత నరసింహ శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

గురువారం 15 అక్టోబర్ 2026

# ముద్విన్ గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు

**- నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన బీజేపీ నేత తల్లోజు ఆచారి**



**ఆమనగల్లు, అక్టోబర్ 14(స్కై న్యూస్):**కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పొగాకు సంధ్య వెంకటేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. నూతన పంచాయతీ కార్యాలయం ద్వారా గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన భవన ప్రారంభంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి...



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14( స్కై న్యూస్)** ఈనెల 24 మరియు 25 తేదీలలో రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నంలో నిర్వహించే డివైఎఫ్ఐ రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు కోరారు బుధవారం జిల్లా కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆయన విడుదల చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక యువజన సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించిన డివైఎఫ్ఐ రాష్ట్ర మూడో మహాసభలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన యువతకు ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు యువజన డిక్లరేషన్ లో అనేక హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి తో పాటు పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రగల్బాలు పలికి ఒక్క హామీని కూడా ఈ మూడు సంవత్సరాలలో అమలు చేయలేదని విమర్శించారు ఈ మహాసభలలో ఆల్ ఇండియా అధ్యక్షులు రహీం పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య నాయకులు ఆంజనేయులు శ్రీశైలం కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు




**హైద్రాబాద్ అక్టోబర్ 14;**అంబరుపేటలోని జైస్వాల్ గార్డెన్‌లో గల శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో బుధవారం అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, గోల్నాక మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, అంబర్‌పేట్ అడిషనల్ డి.సి.పి. నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# పల్లె నుండి పట్టణం వరకు

## ప్రభాకరుడి ప్రయాణం

**కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన సంగెం ప్రభాకర్**



**కేశంపేట అక్టోబర్14 స్కై న్యూస్:**రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్ మండలం, దూసకల్ గ్రామం ఒక నిరుపేద కుటుంబానికి చెందిన సంగెం సుశీల – బుచ్చయ్యల కుమారుడు సంగెం ప్రభాకర్ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, కష్టనష్టాలను ఎదుర్కొంటూనే తన లక్ష్యాన్ని వదలకుండా పట్టుదలతో విద్యను కొనసాగించి అరుదైన ఘనతను సాధించారు. తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత డాక్టరేట్ పట్టా అందుకుని తన తల్లిదండ్రులకు గౌరవాన్ని, పుట్టిన గ్రామానికి పేరుప్రతిష్టలు తీసుకొచ్చారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో 26వ స్నాతకోత్సవ వేడుకల్లో తెలంగాణ గౌరవ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆధ్వర్యంలో డాక్టరేట్ పట్టా ప్రదానోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అనురాధ, డి అర్ డి ఓ చైర్మన్ డా. సమీర్ వి. కామత్ చేతుల మీదుగా డాక్టర్ సంగెం ప్రభాకర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ స్థాయికి చేరుకోవడానికి తనకు అండగా నిలిచిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి భరోసా...







**ప్రతి పైసా లబ్ధిదారుల ఖాతాలోకి.**

**నల్లమల్లను ప్రధాన ప్రాంతంగా తీర్చిదిద్దుతాం**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 (స్కై న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు సంవత్సరాలలో 1,64 వేల 431 కోట్ల నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల రూపంలో జమ చేయడం జరిగిందని వీటిపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు బుధవారం జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసేందుకు విచ్చేసిన ఆయనను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో పాటు ముఖ్య నేతలు మన్ననూరు సమీపంలో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ చేపట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అందాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పైసాను అభివృద్ధి సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేస్తూ ముందుకు సాగుతుందని నియోజకవర్గాల అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. సంక్షేమ పథకాల అమలుతో నల్లమల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 74.82 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టారు రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి 90 వేల కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని నల్లమల్ల ప్రాంతంలో ఉన్న సహజ వనరులను నదులను ఖనిజ సంపదను మానవ వనరులను ఆధారంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతూ ఈ ప్రాంతంలో ప్రధాన రవాణా సౌకర్యాలు కల్పించడంతోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందని 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లను 71 పైన 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు 6000 ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. 53 లక్షల కుటుంబాలకు ప్రభుత్వ హామీ మేరకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని మహాలక్ష్మి పథకం ద్వారా లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం జరుగుతుందని వివరించారు. 76,000 మందికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఏడు లక్షల మంది అర్హత కలిగిన పేద కుటుంబాలకు సొంత ఇంటికాలను సాకారం చేయడం జరిగిందని తెలిపారు అచ్చంపేట నియోజకవర్గంలో 7300 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడంతోపాటు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజధాని పరిసర ప్రాంతాలలో రీజినల్ రింగ్ రోడ్డు మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధి తో పాటు పలు ప్రాజెక్టులపై దృష్టి సారించామని ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు వెళ్తామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఒక వెయ్యి రెండు వందల పంతొమ్మిది కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని 5000 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయడం జరిగిందని వీటి కోసం 75 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు ఏకో టూరిజం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు గతంలో పీపుల్స్ మార్చు పాదయాత్ర ద్వారా ఈ ప్రాంతంలో పర్యటించిన సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో పాటు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పాత్ర కీలకం

**న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి**

**బిజెపి మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్**





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 (స్కై న్యూస్)** క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆయన ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. అనేక సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య రంగంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధులలో సేవలు అందిస్తున్న వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణతోనే వారికి ఉద్యోగ భద్రత హక్కులు సాధ్యమవుతాయని వాటిని సాధించేందుకు నిర్వహించే పోరాటాలకు ఎల్లవేళలా అంతదండగా ఉంటామని హామీ ఇచ్చారు వివిధ పద్ధతుల్లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరించాలని ఉద్యోగ భద్రత కల్పించి అన్యాయమైన తొలగింపులను నివారించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వేతనాలను పెంచాలని సర్వీస్ ప్రయోజనాలను కల్పించాలని కోరారు ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ పాషా అదనపు ప్రధాన కార్యదర్శి కల్పన జేఏసీ ప్రెసిడెంట్ డాక్టర్ బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్, హైమావతి గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు డాక్టర్ మహతి నాయకులు డాక్టర్ రామకృష్ణ డాక్టర్ రాజు డాక్టర్ సాయి మణికంఠ డాక్టర్ జగన్ మహిళా విభాగం అధ్యక్షురాలు రజియా తదితరులు పాల్గొన్నారు

# పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం...

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు కన్నీళ్లు: మంత్రి జూపల్లి కృష్ణారావు.







**నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అక్టోబర్ 14 (స్కైన్యూస్)** ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో పనులను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు బుధవారం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని బాహుబలి మోటార్లను నార్లాపూర్ వద్ద ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్యం వల్ల లక్షల కోట్లు అప్పులు చేసిన ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో నేడు రైతులు కష్టాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగిస్తూ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు ఈ రిజర్వాయర్ మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోసి కాలువలను నింపడం ద్వారా పూర్తి రైతులకు నీరు అందిస్తామని తెలిపారు. గతంలో ప్రభుత్వం పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని కాలువలు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ఇతర పనులను గత ప్రభుత్వం చేపట్టలేదని వాటిని పూర్తి చేసి ఉంటే నేడు రైతులకు ఈ పరిస్థితి ఏర్పడేది కాదని అన్నారు. వాస్తవాలను వక్రీకరించి రైతులను మోసం చేసేందుకు బిఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 4.60 లక్షల ఎకరాలకు బీమా ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగర్ ప్రాజెక్టు ద్వారా 50వేల ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉందని వివరించారు గత ప్రభుత్వం రైతు ప్రయోజనాల కన్నా రాజకీయ ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు తాము జిల్లా మంత్రులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేయడం జరుగుతుందని వివరించారు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా వ్యవసాయ పొలాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నల్లమల్లలోఉపముఖ్యమంత్రి పర్యటన

**అమ్రాబాద్ స్కై న్యూస్** అమరాబాద్ మండలం నల్లమల వెనుకబడిన మండలాన్ని అభివృద్ధి పథకంలో నడపాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వెనుకబడిన అడవి ప్రాంతానికి తీసుకొచ్చాడు ఈ సందర్భంగా మున్నూనురు దగ్గర పురుగులగుట్ట పక్కన ఉన్న విద్యుత్ ఉపకేంద్రం భూమి పూజ 2 20/33 కె.వి. పు పూజ శంకుస్థాపన చేశారు అలాగే చెంచుల ఆరాధ్యదైవమైన లింగమయ్య స్వామి వద్ద పూజలు నిర్వహించారు గద్దర్ విగ్రహానికి కూడా పూలు సమర్పించారు బస్టాండ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు స్థానిక గిరిజన సర్పంచ్ మంజుల రాజారాం మహేశ్వర పాలకమండలి సభ్యురాలు శంభూ శోభ వెంట ఫోటోలు దిగారు ఈ ప్రాంతాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నారు అతనికి మేము కూడా సహకరిస్తున్నాము అని బట్టి విక్రమార్క వందలసంఖ్యలో చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు రహదారుల నిర్మాణానికి రాష్ట్రంలో 90 వేల కోట్లు కేటాయించామని జిల్లాలో అచ్చంపేటను సెంటర్ గా తీసుకొని అభివృద్ధి పనుల చేపడతామని అలాగే 1980 నుండి నాకు ఈ అచ్చంపేటతో అనుబంధం ఉందని బట్టి విక్రమార్క తెలియజేశారు నల్లమల లో ఉన్న నదులు సహజ సంపద ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని తెలిపారు అచ్చంపేట ప్రాంతాన్ని రవాణా కూడలిగా అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా



కృషి చేస్తానని బట్టి విక్రమార్క తెలిపారు పేదల ఆహార భద్రతకు ప్రాధానమిస్తూ రాజీవ్ ఆరోగ్య ద్వారా ప్రతి కుటుంబానికి 10 లక్షల ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్ అందిస్తున్నామని 71, 40 . లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 6000 రూపాయలు చెప్పు ఆర్థిక సాయం అందజేస్తున్నామని 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామని తెలిపారు అలాగే 10ఏళ్ల టిఆర్ఎస్ పాలనలు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని విషయాన్నీ గుర్తు చేశారు కేవలం అచ్చంపేట నియోజకవర్గం 7300 డబ్బులు బెడ్ రూములు ఇందిరమ్మ ఇండ్లు మీ ఎమ్మెల్యే గారి పోగ్బలంతో ఇచ్చామని తెలిపారు ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల అందిస్తున్నామని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎంతమంది 27 లక్షల మంది విద్యార్థులకు



అల్పాహారం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు వారంలో మూడు రోజులు పాలు రాగి జావా ఇస్తున్నామని అలాగే కళాశాలలో చదువుతున్న 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియాజ్మెంట్ ఇస్తున్నామని తెలిపారు ఏంది ఎప్పటికీ నవంబర్ 19 ఇందిరమ్మ జయంతి సందర్భంగా కుల మత బీదాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత బీమా ఉచితంగా ఏర్పాటు చేస్తుందని రహదారులకు 90000 కోట్లు కేటాయించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు ప్రాంతంలో ఒక వెయ్యి 219 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాట్లు చేసామని అన్ని రకాలుగా అటవీ ప్రాంత ప్రజలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు కాగితపు పరిశ్రమ అలాగే ఇక్కడ చెంచులకు వారు కోరుకున్న విధంగా ఉపాధి దొరికే ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జిల్లా కలెక్టర్ తో సహా అందరూ కూడా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంట ఫాలో అయ్యారు పోలీస్ వారు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పద్దారుతెలిపారు

# కరెంటు లేదు.. నీళ్లు లేవు.. రైతుకు దిక్కేది?

**ఎండిపోతున్న వరి పంటలకు ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలి**

**బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహా రెడ్డి డిమాండ్**

**ఆమనగల్లు, అక్టోబర్ 14(స్కై న్యూస్):**కడ్తాల్: విద్యుత్ సరఫరా, సాగునీటి కొరతతో వరి పంటలు ఎండిపోతున్నాయని, రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహ రెడ్డి ఆరోపించారు. ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.లక్ష చొప్పున పంట నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం



కడ్తాల్ మండల కేంద్రంలోని పలు వ్యవసాయ పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తనకు చెందిన ఐదెకరాల వరి పంట సైతం విద్యుత్ సరఫరా లేక ఎండిపోతుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కీలక దశలో నీరు, విద్యుత్ అందక దెబ్బతింటుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.పంట చేతికొచ్చే సమయంలో వరి పొలాలు ఎండిపోతే రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా, సాగునీటి లభ్యత అత్యంత కీలకమని, ఈ సమయంలో అవసరమైన సదుపాయాలు అందకపోవడం వల్ల రైతులు నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు విద్యుత్, సాగునీటి సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని లక్ష్మీ నర్సింహ రెడ్డి పేర్కొన్నారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే గుర్తించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు పంటలకు అవసరమైన సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎండిపోతున్న వరి పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఇప్పటికే పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి, ఎకరాకు రూ.1,00,000 చొప్పున పరిహారం అందించి అన్నదాతలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

# మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 14(స్కై న్యూస్):**ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్, మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణను, రికార్డులను పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడాలని, ప్రజల ఫిర్యాదులను మర్యాద పూర్వకంగా స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా వినాలని డీసీపీ సూచించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ, నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని



సూచించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఆన్‌లైన్ ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో అధిక లాభాల ఆశ చూపే మోసాలు, నకిలీ లోన్ యాప్‌లు, అనుమానాస్పద లింకులు, ఓటీపీ మోసాల పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీ, పిన్, బ్యాంకు ఖాతా వివరాలు చెప్పవద్దని, తెలియని వ్యక్తుల సూచనల మేరకు యాప్‌లు ఇన్‌స్టాల్ చేసుకోవద్దని ప్రజలకు తెలియజేయాలన్నారు.గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, అవసరమైన సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా సేవలందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని డీసీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎస్. జానకీ రెడ్డి ఎం. రవీందర్ ఎస్ఐ తహశ్రీ బి. చంద్రశేఖర్, పాల్గొన్నట్లు కడ్తాల్ ఇన్స్పెక్టర్ వి. సైదీ రెడ్డి తెలిపారు.

# న్యాయవాది రాజవర్ధన్ మృతికి బార్ అసోసియేష న్ సంతాపం



**నారాయణపేటఅక్టోబర్14స్కైన్యూస్:**నారాయణపేట కోర్టులో సీనియర్ న్యాయవాది కోట్ల రాజవర్ధన్ రెడ్డి అకాల మృతి పట్ల బుధవారం నారాయణపేట కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు తోటి న్యాయవాది అకాల మరణం ఎంతో భాదను కల్గించింది అని పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,న్యాయవాదులు రఘువీర్ యాదవ్,సలీం,నారాయణ,అమిరొద్దిన్,విజయ భాస్కర్,నర్సింలు,సతీష్,కుర్మన్న,భింరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రామ్‌జీ ఉద్యోగులకు గ్రాట్యుటీ జీవో విడుదలపై హర్షం...

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 14(స్కై న్యూస్):**వీబీజీ రామ్‌జీ ఉద్యోగులకు గ్రాట్యుటీకి సంబంధించి జీవో నంబర్ 548 విడుదల కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గౌరవ మంత్రి సీతక్కకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఉద్యోగుల జిల్లా కన్వీనర్ రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి సేవలకు గుర్తింపుగా గ్రాట్యుటీకి సంబంధించిన జీవో విడుదల చేయడం హర్షణీయమైన విషయంగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందనీ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమని చెప్పారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, సంబంధిత శాఖల కమిషనర్కి, జిల్లా కలెక్టర్కి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు, అలాగే ఈ ప్రక్రియలో సహకరించిన ఇతర అధికారులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.జీవో విడుదలైన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఉద్యోగులు మిఠాయిలు పంచుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## మెడికల్ షాపుల్లో పోలీసుల తనిఖీలు



**నారాయణపేటఅక్టోబర్14(స్కైన్యూస్):**నారాయణపేట పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, నిషేధి త ఔషధాల దుర్వినియో గాన్ని అరికట్టడంతో పాటు, యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టడంలో భాగంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్, నారాయణపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో పట్టణంలోని వివిధ మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.ఎన్‌డీపీఎస్ చట్టం అమలులో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో మెడికల్ షాపుల్లో ఔషధాల విక్రయ విధానం, నిబంధన ల అమలు, వైద్యుల ప్రిస్క్రి ప్షన్ ఆధారంగా మందుల విక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముఖ్యంగా మత్తు కలిగించే స్వభావం ఉన్న ఔషధాలు, నిబంధనల ప్రకారం మాత్ర మే విక్రయించాల్సిన మందుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత మెడికల్ షాపు ల నిర్వాహకులకు సూచిం చారు.ఔషధాల విక్రయాల కు సంబంధించిన నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని, అనుమతు లు, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాల ని, నిబంధనలకు విరుద్ధం గా మందులను విక్రయించ రాదని సూచించారు. మత్తు పదార్థాల దుర్వినియో గానికి అవకాశం కల్పించే విధంగా ఎవరైనా వ్యవహ రిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందనిహెచ్చరించారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ టంతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మెడికల్ షాపుల నిర్వాహ కులు పోలీస్, ఔషధ నియంత్రణ శాఖ అధికారు లకు సహకరిస్తూ, చట్టపర మైన నిబంధనలను కచ్చి తంగా పాటించాలని సూచించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో నారాయ ణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 గాయత్రితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషనర్ , రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ

**నారాయణపేట అక్టోబర్ 14 (స్కైన్యూస్):** ఎలక్షన్ కమీషన్ కు,భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ బి వి పి నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో డి ఈ ఓ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణ పేట జిల్లా కన్వీనర్ మన్నె సతీష్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది ఉపాధ్యాయు లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని 2024 , ఆ తర్వాత జరిగిన ఎలక్షన్లను రద్దు చేయాలని, ఈ వి ఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్ వాడాలని నిరసనలు చేశారన్నారు. ఈ వి ఎం లు సరిగ్గానే పనిచేస్తున్నాయని మాక్ పోలింగ్ నిర్వహించి సర్టిపై చేసిన ఉపాధ్యాయులే నిర సనలు తెలపడం పూర్తిగా రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధమైనటువంటి చర్య అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండి రాజ్యాంగం ద్వారా స్వతం త్ర ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ నే వ్యతిరేకించడం తీవ్రమైన నేరం అన్నారు.దేశాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యా యులే దేశ వ్యతిరేకులుగా



మారారు అన్నారు.దేశభక్తి నూరు పోసే ఉపా ధ్యాయులు ఇప్పుడు దేశ వ్యతిరేకత్వాన్ని విద్యా ర్థులలో దేశ వ్యతిరేక భావ జాలాన్ని నూరిపోస్తున్నా రన్నారన్నారు.అంబేద్కర్ ని కించపరిచే విధంగా ఈ యొక్క ఉపాధ్యాయులు ఆ యొక్క అంబేద్కర్ ముంగి టనే నిరసన కార్యక్రమం చేయడం అన్నది చాలా బాధాకర విషయం అన్నా రు.తక్షణమే ఈ ఉపాధ్యా యులు ఎన్నికల సమ యంలో ఎక్కడైతే విధులు కొనసాగించారో అక్కడ వీళ్ళు చెప్పినట్టే బై ఎలక్షన్లు పెట్టేసి నూతన రాజకీయ నాయకులను ఎన్నుకునే విధంగాచర్యలు చేపట్టాల న్నారు.మక్తల్ మండలంలో ఉపాధ్యాయుడు విద్యార్థు లతో ప్లే కార్లు పట్టించి క్యాబినెట్ మినిస్టర్లను రాజీనామా చేయాలని విద్యార్థుల్లో దేశ వ్యతిరేక బావజలాన్ని పెంపొందిం చినప్పటికీ ఆ ఉపాధ్యా యునిపై ఎలాంటి చర్య లేకపోవడంతోనే నేడు ఇంత మంది ఉపాధ్యాయు లు కూడా ఇలాంటి నిరసన కార్యక్రమానికి పాల్పడడం అనేది జరిగిందన్నారు. ఈ దేశద్రోహానికి పాల్పడిన టువంటి ఉపాద్యాయులు సూర్యచంద్ర,రెడ్డప్ప ,బాలాజీ, హైమావతి,వెంకటప్ప , భీమయ్య, అశోక్, వాలి యా నాయక్, వెంకట్ నాయక్ తదితర ఉపాధ్యా యులపై తక్షణమే చర్యలు తీసుకొని రాజ్యాంగ విలు వలను కాపాడాలని లేదం టే రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం ఉధృ తంగా చేస్తామని హెచ్చ రించారు.ఈ యొక్క కార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, నగర కార్య దర్శి అరుణ్, నరేష్, ఇంతి యాజ్, తరుణ్ నామాజీ, రోహిత్, సందీప్, రవి, మురళి, అశోక్, భాను ప్రసాద్, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి..

**రీసర్వే పనులను పరి శీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**నారాయణపేటఅక్టోబర్14( స్కైన్యూస్):**జిల్లాలో చేపడుతున్న భూ రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక రెవెన్యూ, సర్వే శాఖ అధికా రులను ఆదేశించారు. మరికల్ మండలం వెంకటా పూర్ గ్రామంలో ప్రత్యేక సర్వే బృందాల ఆధ్వర్యం లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను బుధవా రం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగ తిని సమీక్షించారు. నూత నంగా ఏర్పాటు చేసిన, శిక్షణ పొందిన సర్వే బృం దాల సేవలను సమర్థ వంతంగా వినియోగించు కుంటూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తహ సీల్దార్, డిప్యూటీ తహసీ ల్దార్, మండల సర్వేయర్ లను ఆదేశించారు. రీసర్వే పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్లు తెలి పారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభు త్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. భూముల కొలత లను కచ్చితత్వంతో చేపట్టి, భూహద్దులను స్పష్టంగా నిర్ధారించేందుకు ఆధునిక రోవర్



సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే ద్వారా భూ సరిహద్దుల నిర్ధార ణతో పాటు రెవెన్యూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుం దని, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా నివారించేందుకు దోహ దపడుతుందని పేర్కొ న్నారు.వెంకటాపూర్ గ్రామంలో 640 ఎకరాల భూమి ఉంది అని అధి కారులు కలెక్టర్‌కు వివరిం చారు. ఫౌండేషన్ ప్రకారం రీసర్వే నిర్వహించి, 108 మందికి ఫారం-11 జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్లాస్పూర్ గ్రామంలో 24 మందికి సంబంధించి రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు.సర్వే బృందా ల్లో పనిచేస్తున్న చైన్‌మెన్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం 24 మంది చైన్‌మెన్లు విధులు నిర్వహిస్తున్నట్లు అధికా రులు తెలిపారు. నిర్దేశిం చిన పనులన్నింటినీ రాబో యే 20 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ రీసర్వే ప్రక్రి యను సజావుగా, పార దర్శకంగా పూర్తి చేసేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీ వేణు గోపాల్ రెడ్డి, తహసీల్దార్ రామ్‌కోటి, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌరిపల్లిలో ఘనంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి - ఆలయానికి రూ. 6.80 లక్షల విరాళం**



**ఆమనగల్లు, అక్టోబర్ 14 (స్కై న్యూస్):**తలకొండపల్లి మండలం గౌరిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం గజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధి కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 6,80,000 (ఆరు లక్షల ఎనభై వేల రూపాయలు) విరాళంగా అందించారు. ఆయన చేసిన ఉదార సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి విచ్చేసిన రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆలయ అభివృద్ధికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన రుణాన్ని ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, గ్రామాల్లో ఆలయాల నిర్మాణం వల్ల భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యత పెరుగుతుందని అన్నారు. గౌరిపల్లి గ్రామ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ**

**హైదరాబాద్, అక్టోబర్ 13:**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతిపై ఉన్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలనే దేవతా స్వరూపంగా భావించి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో బతుకమ్మకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. తెలంగాణ చరిత్రలోని వివిధ దశల్లో మహిళలు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ, బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. ఒకప్పుడు ఉత్తర తెలంగాణ ప్రాంతానికే ఎక్కువగా పరిమితమైన ఈ పండుగ నేడు దక్షిణ తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం గర్వకారణమన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ప్రతి నీటి చుక్క పై అవగాహన పెంపొందించాలి

**గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించం**

**గడువులోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 14( స్కై న్యూస్)** ఎల్ నీనో ప్రభావంతో త్రాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకునే విధంగా ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు బుధవారం నల్లమల్ల ప్రాంతంలోని అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు విచ్చేసిన ఆయనకు స్థానిక నేతలు ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులకు పలు కీలక సూచనలు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని తమ ప్రభుత్వం ప్రజా పాలన అందించడం వల్ల ప్రజలలో నమ్మకం ఏర్పడిందని అన్నారు. నిర్ణీత గడువులోగా ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడిని సాధించే విధంగా లాభదాయకమైన పంటల సాగుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు జిల్లాలోని రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకొని అవసరమైన ప్రాంతాలలో చెరువులు కుంటలను నింపి తాగునీటిని అందించాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం వల్ల త్రాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని ముందస్తుగానే అధికారులు దానిని అధిగమించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు చెరువులు కుంటలలో నీటి నిర్వహణ పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని ముందస్తు ప్రణాళికలతో వివరించాలని సూచించారు. రెండు సంవత్సరాలకు అవసరమైన ఆహార ధాన్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు పోడు రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సహించమని సూచించారు గిరిజన రైతుల హక్కులను పరిరక్షిస్తూ వ్యవసాయంలో మరింత ప్రోత్సాహం అందించాలని అన్నారు. ఇందిరా సౌర జల వికాస పథకం ద్వారా రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకునే ప్రోత్సహించాలని అవకాడో ఆయిల్ ఫామ్ వెదురు వంటి లాభదాయకమైన పంటల సాగుపై ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని దానిమ్మ ద్రాక్ష పండ్ల తోటలతో పాటు భూముల సాగుకు తగిన పంటలను అధ్యయనం చేయాలని సూచించారు భూసేకరణకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లింపులు జాబ్ చేయడం జరగకుండా చూడాలని ఆదేశించారు లబ్ధిదారులకు సకాలంలో నిధులను మంజూరు చేసేందుకు కలెక్టర్ ఖాతాలో నిధులను నిలువ ఉంచడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలని విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలని సూచించారు ఈ సమీక్షా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జిల్లా అదనపు కలెక్టర్లు దేవ సహాయం అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమం దేశ భద్రతే ప్రధాని లక్ష్యం

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 14 (స్కైన్యూస్)** గత 12 సంవత్సరాలుగా దేశ ప్రధానిగా అంతకుముందు 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ పేదల సంక్షేమం భద్రతకే ప్రాధాన్యం కల్పిస్తూ అనేక సంక్షేమ పథకాలను భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ వివరించారు బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన ప్రజాప్రతినిధిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ జీవితం దేశ చరిత్రలో లిఖించదగిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆయన అందించిన స్ఫూర్తి ప్రతి ఒక్కరు లక్ష్యంగా తీసుకొని పనిచేయాలని కోరారు. పేదల బతుకులు వెలుగులు నింపేందుకు కోట్లాదిమంది నిరుపేదలకు రేషన్ బియ్యం అందించడంతోపాటు జనధం ఖాతాలో సంక్షేమ పథకాల ఫలాలను జమ చేయడం వల్ల అవినీతి రహిత పాలన అందించడం జరిగిందని తెలిపారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదులను అంతం చేసేందుకు ఎంతో సాహసోపేత నిర్ణయాలు తీసుకొని ఆర్టికల్ 370 ని రద్దు చేశారని తెలిపారు. ప్రపంచం కరోనా కష్టకాలంలో తల్లాడిల్లిన దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ధైర్యంగా దేశాన్ని ముందుకు నడిపించి స్వదేశీ పరిజ్ఞానంతో వ్యాక్సిన్ తయారు చేయడంతో పాటు 140 కోట్ల మంది భారతీయులను కాపాడడం జరిగిందని దీంతో విశ్వబందుగా నిలిచారని వివరించారు. దేశంలో వివిధ రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలో బిజెపిని గెలిపించేందుకు అనుసరించవలసిన వ్యూహాలను పథకాలను అమలు చేయడం వల్ల ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పట్టారని తెలిపారు ఉప ఎన్నికలలో విద్రోహ రాజకీయాలను చేస్తున్న కాంగ్రెస్ ఓడించి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు వారణాసి నుండి కన్యాకుమారి వరకు దేశభక్తిని నింపి రాబోయే రోజులలో దేశాన్ని సురక్షితంగా సుభిక్షంగా ఉంచేందుకు ఎన్నో ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు పడాకుల బాలరాజు సుదర్శన్ రెడ్డి నంబిరాజు అంజయ్య నరసింహులు బుచ్చారెడ్డి వీర బ్రహ్మచారి ప్రతాపరెడ్డి రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి నారాయణ రామ్ రెడ్డి ఆంజనేయులు మోహన్ తదితరులు పాల్గొన్నారు

## కడ్తాల్ టోల్ గేట్ వద్ద భారీ డ్రగ్స్ పట్టివేత

**- రూ. 20 లక్షల ఎం డి ఎం ఏ స్వాధీనం**

**డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం - శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి హెచ్చరిక**



**ఆమనగల్లు, అక్టోబర్ 14 (స్కై న్యూస్):**మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం శంషాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎస్ఓటీ మహేశ్వరం జోన్ బృందం మరియు కడ్తాల్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో భారీగా మత్తు పదార్థాలను పట్టుకున్నారు.

**ఘటన వివరాలు:**

ముంబై నుంచి నల్లరంగు మారుతి స్విఫ్ట్ కారులో మత్తు పదార్థాలను కడ్తాల్ కు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, బుధవారం కడ్తాల్ టోల్ గేట్ సమీపంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా అందులో నుంచి సుమారు రూ. 20 లక్షల విలువైన 170 గ్రాముల క్రిస్టల్ మెథాంఫెటమైన్ (ఎండీఎంఏ) బయటపడింది. వెంటనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, మూడు ప్యాకెట్లలో ఉన్న డ్రగ్స్ తో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన స్విఫ్ట్ కారు, రెండు ఐఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను కేరళ రాష్ట్రం కాసరగోడ్ జిల్లాకు చెందిన బవుదల్ ఉమ్మర్ అబ్దుల్ అజీజ్ (34), హంసత్ షానస్ (32) గా గుర్తించారు. విచారణలో ముంబైకి చెందిన సిద్ధిఖ్ అనే వ్యక్తి సూచనల మేరకు ఈ మత్తు పదార్థాలను తీసుకొచ్చి, కడ్తాల్ టోల్ గేట్ వద్ద రింకు ఠాగూర్ అనే వ్యక్తికి అప్పగించాల్సి ఉందని నిందితులు వెల్లడించినట్లు డీసీపీ తెలిపారు. ప్రధాన సూత్రధారి సిద్ధిఖ్ మరియు రింకు ఠాగూర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. యువతను మత్తుకు బానిసలను చేస్తున్న ఇలాంటి ముఠాలపై నిఘా పెట్టామని, ఎవరైనా డ్రగ్స్ విక్రయాలు, రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు.

## రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**సిపిఎంకార్యదర్శి బండమీది బలరాం**



**నారాయణపేటఅక్టోబర్14(స్కైన్యూస్):**ఎలినీనో ప్రభావం వల్ల జిల్లాలో 11 శాతం లోటు వర్షపాతం నమోదైందని, దీనివల్ల రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆందోళ నలో ఉన్నారని సిపిఎం నారాయణపేట ఏరియా కార్యదర్శి బండమీది బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నారా యణపేట మండల పరిధి లోని బొమ్మన్‌పాడు గ్రామ శివారులో ఎండిపోయిన టమోటా, వంకాయ తోట లతో పాటు ఇతర పంట పొలాలను సిపిఎం బృందం తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి పోయిన పంటలను చూపిస్తూ రైతులు పడు తున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల అన్నదాతలు ఎంతో ఆశతో, అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి అంతా మట్టిపాలైందని అన్నారు. 11 శాతం వర్షపాత లోటు కారణంగా సాగునీరు అందక, చేతికొచ్చే దశలో పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. ఎకరాకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపో యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎండిపోయిన ఆహార ధాన్యాల పంటలకు ఎకరాకు రూ. 25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలనన్నారు. తీవ్రంగా నష్టపోయిన వాణిజ్య మరియు కూరగాయల పంటలకు ఎకరాకు రూ. 50,000 చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు . వ్యవసాయ శాఖ అధికా రులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పంట పొలాలను సర్వే చేసి నివేదికలు రూపొందించా లన్నారుఅప్పుల ఊబిలో ఉన్న రైతులు అధైర్యపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి రైతుల్లో భరోసా కల్పించాలి. రైతు భరోసా వెంటనే అందివ్వాలన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సిపిఎం బొమ్మన్‌పాడు గ్రామ నాయకులు అంతన్ గారి బాల్‌రామ్ ,కంకప్ప, వెంకటేష్,రాములు,నరసింహ,ఒగ్గు బాలప్ప తదితరు లలతో పాటు బాధిత రైతులు జనార్ధన్, బర్ల నాగప్ప, బస్వరాజ్, దానగాళ్ల నాగప్పలు పాల్గొన్నారు.

## పేదోడి వైద్య ఖర్చులకు ఆపన్నహస్తం అందిస్తున్న రేవంతన్న సర్కార్

**నర్వ అక్టోబర్ 14 (స్కై న్యూస్):** మండలంలోని ఉందెకోడ్ గ్రామంలో జవీ=ఖీ లబ్ధిదారులకు నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు్యా. అశోక్ గౌడ్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండప్ప చేతుల మీదుగా జవీ=ఖీ చెక్కులను లబ్ధిదారులు 60,000/ పొంగు కృష్ణయ్య గౌడ్ 52,000/ బక్క సునీల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప్పరి శ్రీనివాసులు, కుమ్మరి ఆంజనేయులు,ఖ భాస్కర్ రెడ్డి, తెలుగు శ్రీనివాసులు,రామలింగం, మంగలి రఘు, వడ్ల నరేందర్, కుండల గోకరి, ఉప్పరి బాలరాజ్, వడ్డేమాన్ నరేష్,వీ మహేందర్, నక్క మూర్తి, గూని కృష్ణయ్య, రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు




## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 14 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం వీరసముద్రం, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో నిర్వహించిన పలు నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులను ఆప్యాయంగా పలకరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహాల్లో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీతులు చెప్పే ముందు..
# గత పాలన గుర్తు తెచ్చుకో...!

**మాజీ మంత్రి మళ్లీ గెలుస్తాననుకోవడం భ్రమే**
**డిప్యూటీ మేయర్ మారెపల్లి సురేందర్ రెడ్డి ఘాటు విమర్శలు**




**మహబూబ్‌నగర్, అక్టోబర్ 14 (స్పైన్యూస్ )** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నీతులు చెప్పే ముందు గత పదేళ్ల పాలనలో నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో గుర్తు తెచ్చుకోవాలని మహబూబ్‌నగర్ నగర డిప్యూటీ మేయర్ మారెపల్లి సురేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాజకీయ ఒత్తిళ్లు, భయాందోళనలను విస్మరించి ఇప్పుడు నీతులు వల్లించడం హాస్యాస్పదమని మండిపడ్డారు. శ్రీనివాస్ గౌడ్ మళ్లీ అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారని, మరోసారి ఎన్నికల్లో గెలిచే ప్రసక్తే లేదని సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, అధికారం కోల్పోయిన తర్వాత ప్రజాస్వామ్యం, న్యాయం, నీతి గురించి మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న పరిణామాలపై సమాధానం చెప్పిన తర్వాతే ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శించాలని సూచించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎవరు ప్రజల పక్షాన నిలిచారో.. ఎవరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవహరించారో వారికి తెలుసన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి ఇతరులపై విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొందని ఆయన అన్నారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేస్తూ, ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ పట్టణంలో యెన్నం విద్యా,వైద్యరంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, విద్యారంగాన్ని బలోపేతం చేయడం, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ, అభివృద్ధి పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే అంశాలపై చర్చకు రావాలని మాజీ మంత్రికి సురేందర్ రెడ్డి సూచించారు. గతంలో ఏం జరిగింది? ప్రస్తుతం ఏం జరుగుతోంది? భవిష్యత్తులో మహబూబ్‌నగర్‌ను ఎలా అభివృద్ధి చేయాలి? అనే అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యల వల్ల ప్రయోజనం లేదన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మేయర్ భర్త గుమ్మాల్ శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు సంతన్న యాదవ్, గోవర్ధన్ గౌడ్, సిజే బెనహర్,గిరిధర్ గౌడ్,ఆయా డివిజన్ ల కార్పొరేట్లు తదితరులు ఉన్నారు

## క్రషర్ గదిలో గంజాయి.. ఒకరిపై కేసు



**కేశంపేట అక్టోబర్ 14 స్పై న్యూస్:**కేశంపేట: మండల పరిధిలోని వేముల నర్వ గ్రామ శివారులో ఆర్యాన్ మినరల్స్ స్టోన్ క్రషర్ ప్రాంగణంలో పోలీసులు 33 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రామకృష్ణ పటేల్ (31)పై కేసు నమోదు చేశారు. అక్టోబర్ 13న నిర్వహించిన తనిఖీల్లో గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై కేశంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, తదుపరి దర్యాప్తును కేశంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ బి. పరమేష్ చేపట్టారు. కేసుకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

## పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి**



**నారాయణపేట అక్టోబర్ 14:( స్పైన్యూస్)** పి ఆర్ టి యు టీఎస్ ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమా వేశాలు ఈ నెల15 16వ తేదీలలో నల్గొండ పట్టణం లోని జీఎం గార్డెన్ లో జరుగుతాయని నారాయ ణపేట జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు రఘువీర్ తెలిపారు.కౌన్సిల్ సమావే శంలో ఉపాధ్యాయ సమ స్యల మీద భవిష్యత్తు కార్య చరణ అదేవిధంగా రాబోవు రెండు సంవత్స రాల కాలానికి ఎన్నికలు నిర్వహించడం జరుగు తుందనీ తెలిపారు.ఈ సమావేశాలలో నారాయణ పేట జిల్లాలోని పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు పిఆర్టియు ప్రాథ మిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఏకైక ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ గౌరవనీయులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొని మార్గ దర్శనము చేస్తారని తెలిపారు.

# పబ్లిసిటీకి తప్ప ఎందుకూ పనికిరానిది!

ఈ పబ్లిసిటీ కూడా లోగడ ఇరాన్ యుద్ధం విషయంలో జరిగినటువంటిదే. భారత ప్రజాస్వామ్యానికి గల మూలాధారాల్లో ఒకటైన పౌరుల స్వేచ్ఛాయుత ఓటు హక్కుకు బుద్ధిపూర్వకంగా కలిగిస్తున్న భంగపాటుతో చెలరేగిన అశాంతికి పరిష్కారం కనుగొనని, లేదా కనుగొనదలచని మోదీ, యూరప్‌లో నాలుగేండ్లుగా సాగుతున్న యుద్ధానికి శాంతిసూత్రాలను కనుగొన్నారంటే నవ్వు సహజంగానే వస్తుంది. ఆయనకు పబ్లిసిటీ ఎంత ప్రాణప్రదమైనదో గుజరాత్ కాలం నాటి విషయం మనకు తెలియదుగాని, 2014 నుంచి జాతీయ స్థాయిలో మాత్రం విరామమెరుగక చూస్తూనే ఉన్నాం. ప్రధాని మోదీ ప్రచార ప్రణాళికలో ఒక పార్శ్వం దేశీయమైతే మరొకటి అంతర్జాతీయం. తన ప్రచారదుర్గంలో భాగంగా 'విశ్వగురు' అనే మాటను కూడా తమ మొదటి ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. తన కోసం తన వందిమాగధులతో ఆ బిరుదు ఇప్పించుకున్నారు. ఏ దేశానికి పోయినా అక్కడి అత్యున్నత పౌరసత్కారాలు, పతకాలను మరే దేశాధినేత చేయని విధంగా ఇప్పించుకోవటం ఒక సంప్రదాయంగా మార్చుకున్నారని అంతర్జాతీయ మీడియా ఇటీవలనే కథనాలు రాసింది. హడావుడిగా తయారు చేయించటం వల్ల ఆ పతకాలూ పత్రాల్లో కొన్ని సందర్భాల్లో దొర్లిన తప్పులను కూడా ఎత్తిచూపింది. ప్రధాని మోదీ పబ్లిసిటీ కాంక్షకు ఇటువంటివన్నీ దృష్టాంతాలవుతున్నాయి. అటువంటి కోవలోకి వచ్చేదే రష్యా–ఉక్రెయిన్ శాంతిసూత్రం సంగతి. అయితే ఆయన అధికారులు ఒక జాగ్రత్త తీసుకున్నారు.

మోదీ సూత్రాలు అసలు యుద్ధ పరిష్కారానికి అనిగాక, యుద్ధం వల్ల తలెత్తిన తక్షణ సమస్యల నివారణకు అని పేర్కొన్నారు. ఇంతకూ ఆ సూత్రాలు ఏమిటి? ఒకటి, రెండు దేశాలు కూడా అవతలి పక్షపు మౌలిక సదుపాయాలపై దాడులు ఆపటం. రెండు, నిత్యావసరాల సరఫరాలకు ఆటంకం కలిగించకపోవటం. మూడు, నల్ల సముద్రం మీదుగా వాణిజ్య నౌకల రాకపోకలకు రక్షణ కల్పించటం. వాస్తవానికి వీటిలో ఏ ఒక్కటీ మోదీ ప్రభుత్వం కొత్తగా చేసిన ప్రతిపాదన కాదు. ఐక్యరాజ్య సమితి సహా వేర్వేరు వైపుల నుంచి లోగడ వచ్చినవే. వేర్వేరు పక్షాలు తరచు పునశ్చరిస్తున్నవే. ఈ మాట మోదీ విదేశాంగశాఖకు తెలియదనుకోలేము. అంతేకాదు. దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, లేనట్టయితే అనేక దేశాలకు ఆహార ధాన్యం, ఎరువుల రవాణాలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని ఐక్యరాజ్య సమితి, అమెరికా, ఆఫ్రికన్ దేశాలు చేసిన విజ్ఞప్తి దరిమిలా కొద్ది వారాలపాటు ఉభయపక్షాలు కొన్ని సడలింపులను ఇచ్చాయి కూడా. తర్వాత వెనుకటి పరిస్థితే ఏర్పడింది.

ఇటువంటి నేపథ్యమంతా ఉన్నందున ఈ తరహా శాంతి పథకాలను ముందుకు తేవటాన్ని మిగిలిన వారు మరచిపోయారు. ఇప్పుడు ఉన్నట్టుండి మోదీ ప్రభుత్వానికి గుర్తుకువచ్చింది. అందుకు కారణం పైన అనుకున్నట్టు ప్రస్తుతం భారతదేశంలో సాగుతున్న అశాంతి అనుకుంటే పొరపాటు ఉండకపోవచ్చు. కానీ ఈ ఎత్తుగడ పారగల అవకాశం లేదు. స్వదేశంలోని అశాంతి తీవ్రంగా మారుతున్నది. అందుకే కావచ్చు ఈ యుద్ధశాంతి వార్తలను మోదీ అనుకూల పత్రికలు కూడా సీరియస్‌గా తీసుకోలేదు.

శాంతి నెలకొనాలని, ఆ ప్రాంతం నుంచి సరఫరాలు సవ్యంగా సాగాలని కోరుకోవటంలో తప్పుపట్టవలసిందేమీ లేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యగల నల్ల సముద్రం కీలకమైనది. రష్యా నుంచి చమురు తదితరాలు, ధాన్యం ఆ సముద్రం మీదుగా నిరంతరం రవాణా అవుతుండేవి. 2022 నుంచి సాగుతున్న యుద్ధం కారణంగా ముఖ్యంగా ఉక్రెయిన్ నుంచి ఈ రవాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సముద్రం మధ్యలో గల క్రిమియా దీవిని రష్యా ప్రస్తుత యుద్ధానికి ముందే 2014లో ఆక్రమించటం ఉక్రెయిన్‌కు మరింత సమస్య అయింది. ఈ పరిణామాల వల్ల సమస్యలను ఎదుర్కొంటున్న దేశాల్లో ఇండియా ఒకటి. కనుక, అసలు ఆ యుద్ధం ముగియాలని, లేదా కనీసం సరుకుల రవాణా సజావుగా సాగాలని కోరుకోవటం సహజం. ఇక్కడ సమస్య ఆ కోరికతో కాదు. కానీ, ఆ యుద్ధం ఎంత సంక్లిష్టమైనదో, రవాణా స్తంభనలు ఆ వ్యూహంలో ఎట్లా విడదీయరాని భాగంగా మారాయో తెలిసి కూడా ఇప్పుడు ఈ ప్రతిపాదనల కపటత్వమన్నది విమర్శించదగిన విషయమవుతున్నది.



మరొకటి కూడా ఉన్నది. అది మరింత ముఖ్యమైనది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధమంటూ మొదలు కావటానికి కొన్ని మూల కారణాలున్నాయి. అవి తరచు చర్చకు వస్తున్నవే. సోవియెట్ యూనియన్, వార్సా సైనిక కూటమి 1991లో రద్దయిన తర్వాత, అమెరికా నాయకత్వాన ఉండిన నాటో సైనిక కూటమిని రద్దు చేయకపోవటమే గాక, ఆ కూటమిలోకి కొత్త దేశాలను చేర్చుకుంటూ రష్యా సరిహద్దుల వైపు విస్తరించటం మొదలుపెట్టారు. నాటో విస్తరణ ఉండదంటూ ఇచ్చిన మాటలు నిలబెట్టుకోలేదు. ఆ విధంగా విస్తరణలో ఉక్రెయిన్ వంతు వచ్చింది. అనగా రష్యాను పశ్చిమ దిశలో దిగ్బంధం చేయడమన్నమాట. అది తగదన్న రష్యా మాటను అమెరికా, యూరప్‌లు లెక్క చేయలేదు. ప్రధానంగా ఈ కారణం వల్లనే రష్యా ఆత్మరక్షణ కోసం 2014లో ఉక్రెయిన్ నుంచి క్రిమియాను స్వాధీనపరచుకున్న తర్వాత, 2022లో ఉక్రెయిన్‌పై దాడిని మొదలుపెట్టింది. ఈ వరుస క్రమాన్ని నిరుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం గుర్తించి మాట్లాడటం గమనించదగ్గది.

భారత ప్రధాని ఈ మౌలిక విషయాలను గుర్తించకుండా, అందుకు పరిష్కారాలను చర్చించకుండా, పైపైన మెరుగుమాటలు మాట్లాడటం వల్ల ఉపయోగమేమిటి? తనకు ఎవరూ నమ్మని పబ్లిసిటీ తప్ప. పైగా ఇవన్నీ గతంలోనూ ఇతరుల ద్వారా ప్రతిపాదనకు వచ్చి విఫలమైనప్పుడు? సమస్య పరిష్కారానికి రష్యా ప్రతిపాదనలు ఏమిటి? ఉక్రెయిన్ కోరుకుంటే యూరోపియన్ యూనియన్‌లో చేరవచ్చు గానీ, నాటోలో చేరబోమని ప్రకటించాలి. ఆ మేరకు తమ రాజ్యాంగాన్ని సవరించాలి. వారిని చేర్చుకొనబోమని నాటో కూడా ప్రకటించాలి. ఉక్రెయిన్ తూర్పున రష్యా సరిహద్దుల్లో గల దోన్‌బాస్ ప్రాంతంలో అధిక సంఖ్యాకులైన రష్యన్ జాతీయులపై వివక్షలను ఆపివేసి, వారికి సముచిత స్థానాలు కల్పించాలి. భవిష్యత్తులో తమ రక్షణ కోసం దోన్‌బాస్ ప్రాంతాన్ని తమకు బఫర్‌జోన్‌గా వదలాలి. ఇవి ప్రధానం.

ఇందులో గమనించవలసింది దోన్‌బాస్ ఇప్పటికే సుమారు 80 శాతం గత నాలుగేండ్ల యుద్ధంలో రష్యా ఆధీనంలోకి వెళ్లిపోయింది. తక్కినది కూడా వదలుకుని రాజీ చేసుకోవాలని స్వయంగా ట్రంప్ ఒకటికి నాలుగుసార్లు ఉక్రెయిన్ ప్రధాని జెలెన్‌స్కీకి సూచించారు. అదేమాట ఈ నెల 10న కూడా అన్నారు. ఒక దశలో జెలెన్‌స్కీ సైతం అర్ధాంగీకారం తెలిపారు. తాము కూడా అదేమాట అన్న యూరోపియన్ నాయకులు అంతలోనే మాట మా ర్చారు. యుద్ధానికి సాయపడుతున్నారు.

ఆ విధంగా యుద్ధానికి లోతైన నేపథ్య కారణాలుండగా, ఆ సమస్య పరిష్కారానికి చిక్కుముళ్లు అనేకం ఉన్నాయి. అవి తేలనంతవరకు నల్ల సముద్ర ప్రాంతంలో, ఇతరత్రా కూడా ఉభయపక్షాల మధ్య యుద్ధం సాగుతూనే ఉంటుంది. సరకుల రవాణాకు ఆటంకాలు కల్పించటం కూడా యుద్ధ వ్యూహంలో భాగమే. అది ఉద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న వ్యూహం. అటువంటి స్థితిలో మీరు ఆ వ్యూహాన్ని మానుకుని మాకు మాత్రం సరకుల రవాణా జరిగేటట్టు చూడమంటూ చెప్పే శాంతిసూత్రాలు నెరవేరేవేనా? అవి సొంత పబ్లిసిటీకి తప్ప ఎందుకూ ఉపయోగపడవు. ఇది ఇరాన్ యుద్ధంలో, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌ల యుద్ధం గురించి ఏమీ మాట్లాడకుండా, హోర్ముజ్‌ను తెరవండి అంటూ ఇరాన్‌కు ప్రతిపాదించటం వంటిదే. మోదీ విశ్వగురుత్వం ఎంత అర్థరహితమైనదో అనేక ఇతర దృష్టాంతాలతోపాటు ఇది కూడా చెప్తున్నది.

# హామీల అమలు కోసం 'సింగరేణి గర్జన'

అంటూ సింగరేణి ప్రాంత ప్రముఖ కవి దయానర్సింగ్ ఆలపించిన పాట సింగరేణి కార్మికుల జీవితాల్లోని అన్యాయాన్ని, ఆవేదనను కండ్లకు కట్టింది. దేశ సౌభాగ్యానికి వారు తమ రక్తాన్ని ధారపోసి, వెలుగులు పంచి, వారు మాత్రం చీకట్లలో మగ్గిపోతున్నారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలను వారు ఎదుర్కొంటున్నా నేటి పాలకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులు మళ్లీ సింగరేణి బొగ్గు గనుల్లో నేడు ప్రతిధ్వనిస్తున్నాయి. తమ హక్కుల కోసం ఉద్యమించిన కార్మికులు గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏడు డిమాండ్లతో కూడిన లేఖ రాయడం సింగరేణి వాడల్లో ప్రాధాన్యతను సంతరించుకున్నది. సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా వారి హృదయాల్లో స్థానం దక్కించుకున్నారు. 201415లో 21 శాతంగా ఉన్న లాభాల వాటాను 202223 నాటికి 32 శాతానికి పెంచారు. ఆ ఏడాది రూ.711 కోట్ల వాటాను అందించారు. కార్మికుల పదవీ విరమణ వయస్సు 58 ఏండ్ల నుంచి 61కు పెంచారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించే విధానాన్ని రూపొందించారు.

ఉద్యోగుల వేతన ప్రయోజనాల కోసం తెలంగాణ ఇంక్రిమెంట్ అందించారు. అర్హులైన ఉద్యోగులకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని గృహ రుణాలు, ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులకు మెరుగైన వైద్యం, కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థ మాత్రమే కాదు, తెలంగాణ ఆర్థిక ప్రగతి రథచక్రం. వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధారం. తరతరాల శ్రమకు, శ్రమజీవుల త్యాగాలకు ప్రతీక. భూమి పొరల్లోకి దిగి, ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికితీసే కార్మికుల కష్టంతోనే విద్యుత్తు వెలుగులు విరజిమ్ముతున్నాయి. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కింది.



సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేస్తామని, ప్రతి కార్మికుడికీ 250 గజాల స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం అందించాలనే హామీ కల కలగానే మిగిలిపోయింది. వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, లాభాల్లో మెరుగైన వాటా ఇస్తామని చెప్పిన హామీలకు అతీగతీ లేదు. పెర్క్‌పై ఆదాయపు పన్నును కంపెనీ చెల్లించేలా చేస్తామని కాంగ్రెస్ నమ్మబలికింది. ఈ సమస్యను కూడా పరిష్కరించలేదు. కార్మికుల శ్రమను గుర్తించడంతో పాటు, లాభాల్లో న్యాయమైన వాటా కల్పించడం కూడా అంతే ముఖ్యం. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.4,701 కోట్ల నికర లాభం, 202425లో రూ.6,394 కోట్ల లాభం వచ్చినప్పటికీ బోనస్ చెల్లింపుల్లో కార్మికులకు తగిన న్యాయం జరుగలేదు. సంస్థ లాభాల్లో కార్మికులకు 36 శాతానికి పైగా వాటా చెల్లించాలని, వాస్తవ లాభాల ఆధారంగా బోనస్ నిర్ణయించాలని కార్మికలోకం కోరుకుంటున్నది. సింగరేణి కార్మికులకు ఏటా దసరా సందర్భంగా బోనస్ ప్రకటించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనస్‌ను ప్రకటించినప్పటికీ, నిరుడితో పోలిస్తే బోనస్ భారీగా తగ్గింది. దీంతో కార్మికులు తీవ్ర అసహనంతో ఉన్నారు. నిరుడు ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 బోనస్ ప్రకటించగా, ఈ ఏడాది రూ.1,53,912 మాత్ర మే ప్రకటించారు. కార్మికుల శ్రమ పట్ల కాంగ్రెస్ సర్కార్‌కు ఏపాటి గౌరవం ఉన్నదో దీనిని బట్టి అర్థమవుతున్నది. కార్మికుల కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు ఉపాధి కాదు, కుటుంబ భద్రతకు భరోసా. అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కార్మికుల విషయంలో యాజమాన్యం మెడికల్ బోర్డులను సకాలంలో నిర్వహించి, నిబంధనల ప్రకారం అర్హులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి. మెడికల్ బోర్డుల కోసం ఎదురుచూస్తున్న 2,500 మందికి పైగా కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర విద్యుత్తు సంస్థల నుంచి సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నది. ఈ మొత్తాలు పెండింగ్‌లో ఉండటం సింగరేణి ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్నది. కార్మికుల భద్రత, సంక్షేమానికి అవసరమైన నిధులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దశాబ్దాలుగా కార్మికుల శ్రమతో ఎదిగిన ఈ సంస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. కానీ, ప్రస్తుతం ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరించే యత్నాలు చేస్తున్నది. తెలంగాణకు మకుటాయమైన సింగరేణిని ప్రైవేటుపరం కాకుండా రక్షించుకోవాలి. అందుకోసం తెలంగాణ ప్రజలంతా పోరాడాలి. 'పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్లు తప్ప' అనే నినాదాన్ని అందుకుని కార్మికలోకం సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నేడు గోదావరిఖని సింగరేణి స్టేడియం లో 'సింగరేణి కార్మిక గర్జన' నిర్వహించబోతున్నారు. నల్లసూర్యులకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా కార్మికుల పక్షాన గొంతెత్తేందుకు బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ సభకు రానున్నారు. కార్మికులను దగా చేస్తున్న కాంగ్రెస్ దోపిడీ పాలనపై సమరభేరి మోగించనున్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని కార్మికులు, ఉద్యోగుల హెచ్చరిస్తున్నారు.

# బిజినెస్

# రెండేళ్ల గరిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం!

## ఆగస్టులో 4.83 శాతం.. సెప్టెంబరులో 5.54 శాతం

## ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి పెరుగుదల

**న్యూఢిల్లీ:** దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో గణనీయంగా పెరిగింది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా లెక్కించిన ద్రవ్యోల్బణం ఆగస్టులో 4.83 శాతంగా ఉండగా, సెప్టెంబరులో 5.54 శాతానికి చేరింది. సోమవారం విడుదలైన కేంద్ర గణాంకాల ప్రకారం ఆహార పదార్థాల ధరల పెరుగుదల దీనికి ప్రధాన కారణంగా నిలిచింది.




**ఆహార ధరలే ప్రధాన కారణం**

ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.97 శాతంగా ఉండగా, సెప్టెంబరులో 7.74 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఉల్లిపాయల ధరల పెరుగుదల వినియోగదారులపై ప్రభావం చూపింది. వెల్లుల్లి, నిమ్మకాయలు వంటి కొన్ని నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ఫలితంగా కుటుంబాల నెలవారీ ఖర్చులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

**గ్రామీణ ప్రాంతాల్లో అధిక ప్రభావం**

గణాంకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 6.08 శాతానికి చేరగా, పట్టణ ప్రాంతాల్లో 4.88 శాతంగా నమోదైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ధరల పెరుగుదల ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల తక్కువ, మధ్యస్థ ఆదాయ వర్గాల కుటుంబాల బడ్జెట్ మరింత కుదించుకుపోయే ప్రమాదం ఉంది.

**ఆర్‌బీఐకి సవాల్**

ద్రవ్యోల్బణం పెరగడం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధానానికి సవాలుగా మారవచ్చు. ధరల పెరుగుదలను నియంత్రించడం ఒకవైపు, ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడం మరోవైపు కేంద్ర బ్యాంకుకు కీలకంగా ఉంటుంది. అయితే భవిష్యత్తులో వడ్డీ రేట్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

ఆహార ధరల పెరుగుదలపై నిఘా, సరఫరా వ్యవస్థ మెరుగుదల, నిత్యావసర వస్తువుల లభ్యత కీలకం కానున్నాయి. ధరల పెరుగుదల కొనసాగితే వినియోగదారుల కొనుగోలు శక్తిపై మరింత ప్రభావం పడవచ్చు.

## సెన్సెక్స్ 548 పాయింట్లు డౌన్.. నిఫ్టీకి నష్టాలు!

**చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో ఒత్తిడి**

**ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో అమ్మకాల ప్రభావం**



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 547.65 పాయింట్లు (0.76 శాతం) తగ్గి 71,924.68 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 157.10 పాయింట్లు (0.70 శాతం) క్షీణించి 22,363.35 వద్ద ముగిసింది. అంతర్జాతీయ పరిణామాలు, పెరుగుతున్న ముడిచమురు ధరలు, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్లపై ఒత్తిడి పెంచాయి.

అమ్మకాల ఒత్తిడి

మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ రంగాల షేర్లలో అమ్మకాలు కనిపించాయి. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐటీ షేర్లు సూచీల పతనానికి దోహదపడ్డాయి. అపోలో హాస్పిటల్స్, ఐటీసీ, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. మరోవైపు కొన్ని మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు స్వల్పంగా నిలదొక్కుకున్నాయి.

**మదుపరుల్లో అప్రమత్తత**

అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి, ముడిచమురు ధరల పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కంపెనీల త్రైమాసిక ఫలితాలు, ద్రవ్యోల్బణ గణాంకాలు, రూపాయి మారకం విలువ తదుపరి ట్రేడింగ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. స్వల్పకాలిక ఒడుదొడుకుల నేపథ్యంలో మదుపు నిర్ణయాలు తీసుకునే ముందు కంపెనీల ఆర్థిక పరిస్థితులను పరిశీలించడం అవసరం.

## రూ.5,132 కోట్లకు హెచ్‌సీఎల్ టెక్ లాభం!

**క్యూ2లో 21 శాతం వృద్ధి.. ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్ ప్రకటన**

**ఉద్యోగుల సంఖ్యలోనూ పెరుగుదల**

**న్యూఢిల్లీ:** ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.4,235 కోట్లుగా నమోదైన ఏకీకృత నికర లాభం ఈసారి రూ.5,132 కోట్లకు పెరిగింది. దీంతో వార్షిక ప్రాతిపదికన కంపెనీ లాభం 21 శాతం వృద్ధి సాధించింది. ఈ ఫలితాలతో ఐటీ రంగంలో కంపెనీ పనితీరుపై మదుపరుల దృష్టి నెలకొంది.

**షేర్‌హోల్డర్లకు డివిడెండ్**

కంపెనీ బోర్డు 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. కంపెనీ లాభాల్లో వాటాదారులకు కొంత భాగాన్ని పంపిణీ చేయడం ద్వారా పెట్టుబడిదారులకు ప్రతిఫలం అందించనుంది. అయితే డివిడెండ్ పొందడానికి అర్హత, రికార్డు తేదీ, చెల్లింపు తేదీ వంటి వివరాలను కంపెనీ అధికారిక ప్రకటనలో పరిశీలించాలి.

**ఉద్యోగుల సంఖ్యలో పెరుగుదల**

హెచ్‌సీఎల్ టెక్ ఉద్యోగుల సంఖ్య కూడా రెండో త్రైమాసికంలో పెరిగింది. త్రైమాసికంలో నికరంగా 6,450 మంది ఉద్యోగులు పెరగడంతో మొత్తం సిబ్బంది సంఖ్య 2,30,339కు చేరింది. కొత్తగా చేరిన వారిలో 6,136 మంది ఫ్రెషర్లు ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను తయారు చేయడంపై సంస్థ దృష్టి సారిస్తోంది.

## డాలర్‌పై రూపాయి దూకుడు.. ఆరు నెలల్లోనే అతిపెద్ద ర్యాలీ!

**ముంబై:** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి సోమవారం గణనీయంగా బలపడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న చర్యల నేపథ్యంలో రూపాయి విలువ సుమారు ఒక శాతం పెరిగి డాలర్‌కు రూ.95.77 స్థాయికి చేరింది. అంతకుముందు ఇది రూ.96.73 వద్ద ఉండగా, ఒక్కరోజులోనే గణనీయమైన మార్పు నమోదైంది. గత ఆరు నెలల్లో రూపాయికి ఇదే అతిపెద్ద ఒక్కరోజు ర్యాలీగా వార్తా నివేదికలు పేర్కొన్నాయి.




**ఆర్‌బీఐ చర్యల ప్రభావం**

విదేశీ మారక మార్కెట్‌లో డాలర్ల డిమాండ్‌ను నియంత్రించేందుకు ఆర్‌బీఐ పలు చర్యలు చేపట్టింది. చమురు కంపెనీల డాలర్ల కొనుగోళ్లను స్పాట్ మార్కెట్ నుంచి ఇతర మార్గాలకు మళ్లించే చర్యలు, కొన్ని విదేశీ మారక రిస్క్ హెడ్జింగ్ నిబంధనలను కఠినతరం చేయడం ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ చర్యలతో డాలర్లపై తక్షణ డిమాండ్ తగ్గి రూపాయికి మద్దతు లభించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

**దిగుమతిదారులకు ఊరట?**

భారత్ ముడిచమురు అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారా తీర్చుకుంటుంది. రూపాయి బలపడితే ఇతర పరిస్థితులు మారకపోతే దిగుమతుల రూపాయి వ్యయంపై కొంత ఉపశమనం లభించవచ్చు. అయితే అంతర్జాతీయ చమురు ధరలు పెరిగితే ఆ ప్రయోజనం కొంత తగ్గే అవకాశం ఉంది. విదేశీ విద్య, ప్రయాణం, దిగుమతి ఆధారిత వ్యాపారాల ఖర్చులపై కూడా మారకం విలువ ప్రభావం చూపుతుంది.

**సవాళ్లు ఇంకా ఉన్నాయి**

రూపాయి ఒక్కరోజులో బలపడినప్పటికీ, దీర్ఘకాలికంగా దాని దిశ అంతర్జాతీయ చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, అమెరికా డాలర్ బలం, దేశీయ ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి తాజా పెరుగుదలను రూపాయి సమస్యలన్నీ పరిష్కారమైనట్లు భావించకూడదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

ముగింపు: ఆర్‌బీఐ చర్యలతో రూపాయికి తాత్కాలికంగా ఊరట లభించింది. అయితే ఈ బలం కొనసాగుతుందా లేదా అన్నది రాబోయే రోజుల్లో విదేశీ మారక మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

# రంజీ ట్రోఫీ: హ్యాట్రిక్‌తో దేశ్‌పాండే, సెంచరీతో

దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో సోమవారం పలు ఆసక్తికర పోరాటాలు జరిగాయి. ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే హ్యాట్రిక్‌తో చెలరేగగా, సౌరాష్ట్ర ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా సెంచరీతో మెరిశాడు. ఇతర మ్యాచ్‌లలో కూడా పలువురు ఆటగాళ్లు శతకాలతో సత్తా చాటారు.

**వాంఖడేలో దేశ్‌పాండే హ్యాట్రిక్ మ్యాజిక్**

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా చండీగఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై పేసర్ తుషార్ దేశ్‌పాండే అద్భుత ప్రదర్శన చేశాడు. తన హ్యాట్రిక్‌తో పాటు మొత్తం 5 వికెట్లు (5/17) పడగొట్టి చండీగఢ్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. అతనికి మోహిత్ అవస్థి (3/9) తోడవడంతో చండీగఢ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 78 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 429 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో చండీగఢ్‌పై ఫాలో-ఆన్ విధించిన ముంబై, రెండో ఇన్నింగ్స్‌లోనూ దేశ్‌పాండే దెబ్బకు తొలి బంతికే ఒక వికెట్ కోల్పోయి కష్టాల్లో పడింది.



**శతకంతో మెరిసిన జడేజా**

రాజ్‌కోట్‌లో ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సౌరాష్ట్ర స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక సెంచరీ నమోదు చేశాడు. సోమవారం 72 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన జడేజా, మొత్తం 209 బంతుల్లో 7 ఫోర్లతో 102 పరుగులు చేసి ఔటయ్యాడు. అదే జట్టుకు చెందిన ప్రేరక్ మన్కడ్ కూడా 129 పరుగులతో రాణించడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 392 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఛత్తీస్‌గఢ్, రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది.

**ఇతర మ్యాచ్‌ల హైలైట్స్**

విజయవాడలో కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర సత్తా చాటింది. అరంగేట్ర ఆటగాడు ఎస్వీ రాహుల్ (100) సెంచరీతో అదరగొట్టగా, వికెట్ కీపర్ రేవంత్ రెడ్డి (97) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. వీరిద్దరి 202 పరుగుల భాగస్వామ్యంతో ఆంధ్ర 331/6 స్కోరుతో 57 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది.

పంజాబ్‌తో మ్యాచ్‌లో అస్సాం 373 పరుగులకు ఆలౌట్ కాగా, పంజాబ్ తరఫున సీనియర్ పేసర్ ఉమేష్ యాదవ్ 5 వికెట్లతో రాణించాడు. బెంగాల్ తరఫున సుదీప్ కుమార్ ఘరామి (122 నాటౌట్), అభిషేక్ పోరెల్ (114 నాటౌట్) శతకాలతో మెరిశారు. డిఫెండింగ్ ఛాంపియన్ జమ్మూ కాశ్మీర్‌ను మధ్యప్రదేశ్ 120 పరుగులకే కట్టడి చేయడంలో పేసర్ అవేష్ ఖాన్ 3 వికెట్లతో కీలక పాత్ర పోషించాడు.

## ఉప్పల్ మ్యాచ్‌కు భారీ బందోబస్తు - 408 కెమెరాలు, 8 షీ టీమ్స్?తో నిఘా



: భారత్- వెస్టిండీస్ మధ్య నాలుగో టీ20 అక్టోబర్ 14న (బుధవారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు హైదరాబాద్? ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. ఇందుకోసం టీమ్ఇండియా జట్టు తాజాగా హైదరాబాద్ చేరుకుంది. రాజధాని నగరంలో టీమ్ఇండియా ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్స్?కు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. మరి ఇప్పటిదాకా ఎన్ని టికెట్లు అమ్ముడయ్యాయి? అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం! ఉప్పల్ స్టేడియంలో సీటింగ్ కెపసిటీ గరిష్ఠంగా 55 వేలు. అంతమంది ఇక్కడ మ్యాచ్‌ను వీక్షించే అవకాశం ఉంది. అయితే బుధవారం జరగనున్న ఈ మ్యాచ్?కు సంబంధించి ఇప్పటి దాకా 25000 టికెట్లు అమ్ముడైనట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. ఇంకా టికెట్ సేల్ జరుగుతుండడంతో 40 వేల దాకా అభిమానులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ మ్యాచ్? కోసం పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు. ఇందుకోసం 2,200 మంది పోలీసులు విధుల్లో ఉండనున్నట్లు చెప్పారు. బ్లాక్ టికెట్ల సేల్?పైనా ప్రత్యేక నిఘా ఉంటుందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా నిఘా కోసం స్టేడియం చుట్టూ 4 వాచ్ టీమ్‌లు, 408 సీసీ కెమెరాలు, 2 డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. ఇక మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకోసం 8 షీ టీమ్స్ మఫ్టీలో ఉంటాయని సీపీ పేర్కొన్నారు. వీళ్లంతా ప్రేక్షకుల భద్రత కోసం సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. దాదాపు 8 వేల వాహనాలు నిలిపి ఉంచేలా పార్కింగ్ కోసం స్థలం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇక బంజారాహిల్స్ హోటల్? నుంచి ప్లేయర్లు స్టేడియానికి రానున్నారు. కాగా, మ్యాచ్? కోసం అభిమానులను మధ్యాహ్నం 2 గంటల నుంచే స్టేడియంలోకి అనుమతిస్తామని సీపీ చెప్పారు. అయితే స్టేడియానికి వచ్చే అభిమానులు ఆర్టీసీ, మెట్రో సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మ్యాచ్ నేపథ్యంలో స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పౌరులు నిబంధనలను పాటించాలని కోరారు. ఇక ఈ మ్యాచ్ కోసం ఇవాళ సాయంత్రమే భారత క్రికెట్ జట్టు హైదరాబాద్?కు చేరుకుంది. ఈ ప్రయాణంలో విమానంలో జరిగిన ఓ సరదా సన్నివేశాన్ని యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ షేర్ చేసుకున్నాడు. హైదరాబాద్?కు వస్తుండడంతో ఇక్కడి ప్రేక్షకుల కోసం తెలుగులో మాట్లాడుతూ ఓ సెల్ఫీ వీడియో రికార్డ్ చేశాడు. 'హలో! హైదరాబాద్, ఎలా ఉన్నారు?' అని ఇషాన్ సరదాగా అన్నాడు. ఈ వీడియోలో అతడి పక్కన తెలుగు క్రికెటర్లు తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఉన్నారు. కాగా, ఐపీఎల్?లో ఇషాన్ మన సన్?రైజర్స్? హైదరాబాద్? జట్టుకే ఆడుతున్నాడు. అందుకే అతడు ఉప్పల్ స్టేడియాన్ని హోమ్ గ్రౌండ్?లాగా భావిస్తాడు.

# స్పోర్ట్స్

## పంత్‌కు గాయం.. టీమిండియాలో మార్పు

న్యూజిలాండ్-ఏతో జరగనున్న మూడు మ్యాచ్‌ల అనధికారిక సిరీస్‌కు ముందు భారత-



ఏ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయం కారణంగా తొలి రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతడి స్థానంలో యువ వికెట్ కీపర్ బ్యాటర్ కుమార్ కుషాగ్రా జట్టులోకి వచ్చాడు. ఇటీవల జరిగిన ఇరానీ కప్ మ్యాచ్‌లో పంత్‌కు గాయమైంది. టెస్టు సిరీస్‌కు సన్నాహకంగా భావిస్తున్న ఈ సిరీస్‌కు పంత్ ఎంపిక కూడా ఫిట్‌నెస్ అనుమతులకు లోబడే జరిగింది. పంత్ మూడో మ్యాచ్‌లో ఆడటంపై మరో ?ప్రకటన త్వరలో? వెలువడుతుంది. కాగా, న్యూజిలాండ్‌లో టీమిండియా పర్యటనకు ముందు భారత్-ఏ, న్యూజిలాండ్-ఏ జట్ల మధ్య అనధికారిక టెస్ట్ సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 24న, రెండో మ్యాచ్ అక్టోబర్ 31న, మూడో మ్యాచ్ నవంబర్ 7న మొదలవుతాయి.

ఈ సిరీస్ కోసం భారత-ఏ జట్టును కొద్ది రోజుల కిందటే ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా ధ్రువ్ జురెల్ ఎంపికయ్యాడు. ఈ జట్టులో పంత్, జురెల్‌తో పాటు భారత టెస్ట్ జట్టు రెగ్యులర్ సభ్యులు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా అవకాశం దక్కింది.

**అప్‌డేటెడ్ భారత్-ఏ జట్టు**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ స్మరణ్, ధ్రువ్ జురెల్ (కెప్టెన్, వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, ఔకిబ్ నబీ, ఆకాశ్ దీప్, అన్షుల్ కాంబోజ్, మానవ్ సుతార్, ముఖేశ్ చౌదరి, సాయి సుదర్శన్, యశ్ రాథోడ్, ముఖేశ్ కుమార్, కుమార్ కుషాగ్రా (తొలి రెండు మ్యాచ్‌లకు) ఇదిలా ఉంటే, భారత్, న్యూజిలాండ్-ఏ జట్ల మధ్య సిరీస్ ముగిశాక భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ మొదలవుతుంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ నవంబర్ 19న మొదలుకానుండగా.. రెండో టెస్ట్ నవంబర్ 27న ప్రారంభం కానుంది. టెస్ట్ సిరీస్‌కు ముందు భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య 5 టీ20లు, 5 వన్డేల భారీ సిరీస్‌లు జరుగనున్నాయి.

**సూపర్ ఫామ్‌లో కుషాగ్రా**

21 ఏళ్ల కుషాగ్రా ప్రస్తుతం రెడ్‌బాల్ క్రికెట్‌లో మంచి ఫామ్‌లో ఉన్నాడు. తన చివరి మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో రెండుసార్లు శతకాలు సాధించాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్‌తో పాటు పుదుచ్చేరిలో ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరిగిన మ్యాచ్‌లోనూ సెంచరీ నమోదు చేశాడు.



# డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట.. ఎందుకో తెలుసా.. ?

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.



# 'మండాడి' తర్వాత సుహాస్ కొత్త సినిమా ఇదే

మండాడితో మంచి విజయాన్ని అందుకున్న సుహాస్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సుహాస్ ప్రధాన పాత్రలో, రాజేంద్ర బాల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. సంజనా కృష్ణమూర్తి కథానాయిక. కార్తికేయన్ సంతానం, వార్తికా జైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని 'హైడ్ అండ్ సిల్క్'గా ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు సోషల్ మీడిమాలో టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. సుహాస్-సంజన ప్రేమ చిగురించిందని తెలుపుతూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో సుహాస్ సరసన సంజన కృష్ణమూర్తి హీరోయిన్‌గా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, నందు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజేంద్ర బాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో త్వరలోనే విడుదల కానుంది.

# ట్వీట్‌తో క్లారిటీ

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'రాకా' చేస్తున్నాడు. దీని తర్వాత లెక్క ప్రకారం లోకేశ్ కనగరాజ్‌తో కలిసి మూవీ చేయాలి. చాన్నాళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేశారు. అప్పటినుంచి టీమ్ సైలెంట్ అయిపోయేసరికి మూవీ ఆగిపోయిందని పుకార్లు షికారు చేశాయి. గత కొన్నిరోజుల నుంచి ఈ వార్తలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా ఇది నిజమేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఒక్క ఫొటోతో లోకేశ్ క్లారిటీ ఇచ్చేశాడు. 'ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ త్వరలోనే' అని ట్వీట్ చేసిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్.. బన్నీతో కలిసి మాట్లాడుతున్న లేటెస్ట్ ఫొటోని పోస్ట్ చేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై వార్తలన్నీ రూమర్స్ అని తేలిపోయాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇతర వివరాలు ఏంటనేది టీమ్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది.



# మైత్రీ ఇన్ లవ్.. హీరోయిన్‌గా సడన్ సర్‌ప్రైజ్

ఒకప్పుడు హీరోగా ఎన్నో సినిమాలు చేసి ప్రస్తుతం సహాయ నటుడు, విలన్ పాత్రలు చేస్తున్న శ్రీకాంత్.. తన వారసుల్ని ఒక్కొక్కరిగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నాడు. ఇప్పటికే కొడుకు రోషన్.. హీరోగా మూడు మూవీస్ చేశాడు. 'ఏమో ఏమో ఇది' అని ఓ చిత్రం చేస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ కూతురు మేధ కూడా హీరోయిన్ అయిపోయింది. ఈ మేరకు ప్రకటన చేశారు. మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ తీస్తున్న ఓ ప్రేమకథా సినిమాతో మేధా.. హీరోయిన్‌గా పరిచయమవుతోంది. జై జాస్తి అనే కుర్రాడు హీరోగా ఎంట్రీ




ఇస్తున్నాడు. ఇతడు గతంలో 'రాజమండ్రి రోజ్ మిల్క్' అనే మూవీ చేశాడు గానీ అది రిలీజ్ కాలేదు. ఇప్పుడు వీళ్లిద్దరూ రొమాంటిక్‌గా ఉన్న ఓ పోస్టర్ రిలీజ్ చేసి త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. '30 వెడ్స్ 21' అనే యూట్యూబ్ సిరీస్ తీసిన పృథ్వీ వానం ఈ సినిమాకు దర్శకుడు కాగా 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ తీసిన దర్శకుడు మహేశ్ బాబు.. ఈ చిత్రానికి స్టోరీ అందించాడు. శ్రీకాంత్ ఫ్యామిలీలో శ్రీకాంత్ హీరో కాగా ఇతడి భార్య ఊహ కూడా గతంలో హీరోయిన్‌గా చేసింది. ఇప్పుడు వారసుల్ని కూడా ఈ జంట.. ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు.

# సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా.. క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్జయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.





# శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్



శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శబరిమల, పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా పలు కఠినమైన ఆంక్షలు విధిస్తూ పథనంతిట్ట జిల్లా కలెక్టర్ ఎ. నిజాముద్దీన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించారు.

**ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై పూర్తి నిషేధం**

శబరిమల సన్నిధానం, పంబ, నిలక్కల్ ప్రాంతాల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై జిల్లా కలెక్టర్ పూర్తి నిషేధం విధించారు. సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, దీనివల్ల తోపులాటలు జరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది, భద్రతా అధికారిక అవసరాల కోసం చేపట్టే ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీకి ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపింది.

**డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం**

దీంతో పాటు యాత్రా సీజన్‌లో సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా అటవీ ప్రాంతాల్లో అనధికారిక అవసరాల కోసం డ్రోన్‌ల వినియోగంపై పూర్తి నిషేధం విధించింది. జిల్లా పోలీస్ చీఫ్ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే అధికారిక అవసరాల కోసం డ్రోన్‌లను ఉపయోగించడానికి భద్రతా సంస్థలకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. సన్నిధానం, పంబ, నీలక్కల్ సహా చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు అత్యంత సున్నితమైనవి. ఉత్సవ సమయంలో ఈ ప్రాంతాలకు భారీగా భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి ప్రాంతాల్లో అనుమతి లేకుండా డ్రోన్‌లను నడపడం భక్తుల భద్రతకు, గోప్యతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. అంతేకాకుండా డ్రోన్‌లు భద్రతా వ్యవస్థకు తీవ్ర సవాలుగా మారడంతో పాటు అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయని అధికారులు తెలిపారు.

**యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయకూడదు**

ఇంకా నవంబర్ 11 నుంచి 2027 జనవరి 25 వరకు పంబ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గంలో అనధికారికంగా రోడ్డు పక్కన వ్యాపారం చేయడాన్ని నిషేధించింది. వడసేరికర నుంచి అత్తతోడు వరకు ఉన్న మార్గాల పక్కన పశువులను కట్టేయడం, మేపడాన్ని కూడా కలెక్టర్ నిషేధించారు. అదనంగా యాత్రా సమయంలో లాహ- సన్నిధానం మధ్య నడిచే హోటళ్లలో ఒకేసారి నిల్వ చేయగల గ్యాస్ సిలిండర్ల గరిష్ట సంఖ్యను ఐదుకు పరిమితం చేశారు. ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ప్రమాదకరమైన రీతిలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడాన్ని నిషేధించింది.

**మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు**

ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే రహదారుల పక్కన, నీలక్కల్ వద్ద, ఇతర పార్కింగ్ స్థలాల్లో నిలిపి ఉంచిన వాహనాల దగ్గర వంట చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సమయంలో లాహ నుంచి సన్నిధానం వరకు ఉన్న యాత్రా మార్గాల్లో ఉన్న హోటళ్లు మాంసాహారాన్ని నిల్వ చేయడం, వండటం, అమ్మడంపైనా ఆంక్షలు విధించారు.

**మండల యాత్రకు విస్తృత ఏర్పాట్లు**

మండల యాత్ర ప్రారంభానికి కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో జిల్లా యంత్రాంగం ఈ నిబంధనలను కఠినతరం చేసింది. భక్తులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తూనే, భద్రతా విషయాల్లో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. శబరిమల, దాని పరిసర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పర్యావరణ అనుకూల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షితమైన యాత్రను సులభతరం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క అంతిమ లక్ష్యమని అధికారులు చెప్పారు.

# లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

ల‌ద్దాఖ్ విషయంపై చైనా చేస్తున్న వాదనలను భారత్ గట్టి బదులిచ్చింది. లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని మరోసారి స్పష్టం చేసింది. చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఈ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది. లద్దాఖ్?లోని 28 వ్యూహాత్మక ప్రాంతాల పేర్లను భారత్ అధికారికంగా ప్రామాణీకరించడంపై చైనా అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ దౌత్యపరమైన వివాదం చెలరేగింది. అయితే, చైనా చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తీవ్రస్థాయిలో స్పందించారు. "కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లలో చేర్చిన ఈ భౌగోళిక పేర్లను లద్దాఖ్ పరిపాలనా విభాగం, స్థానిక ప్రజలు, వాటాదారులతో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపిన తర్వాతే ఖరారు చేశాం. ఈ ప్రదేశాలను అధికారిక మ్యాప్‌లలో స్పష్టంగా గుర్తించడం వల్ల ప్రజల్లో అవగాహన పెరుగుతుంది. అలాగే, ఆయా ప్రాంతాలను కచ్చితంగా గుర్తించడానికి వీలవుతుంది."

**భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం: చైనా**

మరోవైపు, లద్దాఖ్?లోని ప్రదేశాలు, భౌగోళిక లక్షణాలకు ప్రామాణిక పేర్లను కేటాయించాలన్న భారత నిర్ణయాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది. భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాన్ని చైనా ఎన్నడూ గుర్తించలేదని పేర్కొంది. అలాగే, భారత్ ప్రచారం చేస్తున్న ప్రామాణిక పేర్లను సైతం గట్టిగా వ్యతిరేకించింది. ఈ మేరకు



బీజింగ్‌లో చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మంగళవారం బీజింగ్‌లో మీడియాతో మాట్లాడారు. "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం. చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు. ఈ నిర్ణయం వల్ల సరిహద్దు ప్రాంతాలపై మా వైఖరి మారదు"అని పేర్కొన్నారు.

**అసలేం జరిగింది**

లద్దాఖ్‌లోని కీలక ప్రాంతాలను భారత అధికారిక మ్యాప్‌లో గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 2న నిర్ణయం తీసుకుంది. ఆ జాబితాలో లద్దాఖ్‌లోని 28 కీలక ప్రాంతాలు, పర్వతాలు, లోయలు, మంచు కొండలు, పర్వత మార్గాలకు భారత్ పేర్లు ఖరారు చేసింది. కేంద్ర హోం శాఖ, లద్దాఖ్ పాలన యంత్రాంగం సంయుక్తంగా ఈ చర్యలు తీసుకున్నాయి. ఆ జాబితాలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. తూర్పు లద్దాఖ్?లో భారత్, చైనా మధ్య 2020లో తీవ్ర ఉద్రిక్తతలు ఏర్పడిన నేపథ్యంలో అదే ఏడాది మే 5న పాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం ఇరుదేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఇరు దేశాలు చర్చలు జరిపాయి. 2022లో కొన్ని ప్రాంతాల్లో సైనిక బలగాలను వెనక్కి తీసుకునే ప్రక్రియ మొదలైంది. ఈ నేపథ్యంలో గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ వంటి ప్రాంతాలకు ప్రాధాన్యం ఉంది. సరిహద్దులో ఎక్కడెక్కడ కీలక ప్రాంతాలు ఉన్నాయో స్పష్టంగా గుర్తించడం భారత సైనిక గస్తీకి, అధికారిక రికార్డుల నిర్వహణకు ఉపయోగపడుతుంది.

గోగ్రా, హాట్ స్ప్రింగ్స్ ప్రాంతాలు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి భారత సైన్యం గస్తీ నిర్వహించడానికి కీలకంగా ఉంటాయి. వీటిలో అలీషా గిరి, బ్రంగ్సా, చాప్చింగల్ పాస్, కనిష్క శిఖరం, కరుణ్ పీర్ పర్వతం, కుక్సెల్, మార్తాండ్ గిరి, పర్పిక్ హిమానీనదం, స్క్రామి హిమానీనదం, షాచ్మిరిక్ పాస్, షోర్గ్రా వ్యాలీ, జోరావర్ శిఖరం, డెప్‌హో కంపాస్, డ్రాక్ కార్పో, జోల్మోరి, జ్బెనాంగ్, కుమారాయనా పాలింట్, పాన్‌కియాంగ్‌ల్ ఉన్నాయి. గిరి, గురు రిన్‌పోచే, షామల్ లుంగ్‌పా, యాంగ్‌పా నది, మార్ప లోత్సవ రి, మిలరేప కాంగ్రీ, శివ రి, మహేశ్వర రి ప్రాంతాలు ఉన్నాయి.

# దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

లదేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం విపక్షాలు, విద్యార్థి, పౌర సంఘాలు ఏకతాటిపై నిలబడి ఐక్యపోరాటం చేస్తున్నట్లు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ఆయన తన నివాసంలో 'ఇండీ' కూటమి నేతలకు, పౌర, విద్యార్థి సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్‌గాంధీ, ఓటు చోరీకి బాధ్యులైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జజుజ జ్ఞానేశ్ కుమార్‌ను కోర్టు ముందు నిలబెట్టడమే ప్రతిపక్షాల లక్ష్యమన్నారు. సుప్రీం కోర్టుతో పాటు ప్రధాన న్యాయమూర్తిపై తమకు అత్యంత గౌరవం ఉందన్నారు. ఈ విషయంలో న్యాయవ్యవస్థ తన పాత్రను నిర్వర్తిస్తుందని ఆశిస్తున్నట్లు రాహుల్‌గాంధీ తెలిపారు.

మోదీ సారథ్యంలోని ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను నాశనం చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. జంతర్ మంతర్?ను డినోటిఫై చేయటాన్ని ఆయన ఖండించారు. దేశ ప్రజలంతా తమతో ఉన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. దేశ భవిష్యత్తు కోసమే తాము పోరాటం చేస్తున్నామన్నారు. సోమవారం జరిగిన నిరసనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు. సోమవారం దిల్లీ వీధుల్లో తాము చేపట్టిన నిరసనలకు హాజరై, మద్దతు తెలిపిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓటు చోరీ వెనుక ఎవరున్నా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టంచేశారు. జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేవరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయని రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు.



"మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం. నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు. అది ఒకే ఒక్క నిరసన. ఆ నిరసన లక్ష్యం కూడా ఒకటే. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థలు నాశమయ్యాయి. రాజ్యాంగాన్ని చింపివేశారు. నిజమైన ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు మేమంతా కలిసి పోరాటం చేస్తున్నాం. దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియను నాశనం చేశారు. ధ్వంసమైన ప్రజాస్యామ్యాన్ని పునరుద్ధరించడమే మా లక్ష్యం. జంతర్‌మంతర్‌ను డినోటిఫై చేయడాన్ని ఖండిస్తున్నాం. దేశ ప్రజలంతా మాతో ఉన్నారు. దేశ భవిష్యత్తు కోసమే మేము పోరాటం చేస్తున్నాం. నిన్న జరిగిన నిరసనల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఓటు చోరీ వెనుక ఎవరు ఉన్నా శిక్ష అనుభవించాల్సిందే. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు రాజకీయ, ప్రజా నిరసనలు కొనసాగుతాయి."

"దేశానికి ఉన్న ఒకే ఒక శత్రువు బీజేపీ. నిరసనలు తెలిపే హక్కును కూడా బీజేపీ లాక్కుంది. ప్రజాస్వామ్యం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఓటు చోరీతోనే బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. స్వేచ్ఛాయుత ఎన్నికల వ్యవస్థను జ్ఞానేశ్‌కుమార్ నాశనం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే ఆపాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రజలు కోపంగా ఉన్నారు. నిరసనలను అణిచివేయాలని చూస్తున్నారు. జంతర్‌మంతర్‌లో నిరసనలు చేయకుండా డీనోటిఫై చేశారు. జంతర్‌మంతర్‌ను డీనోటిఫై చేస్తే నిరసనలు ఎక్కడ చేయాలి? రాజ్యాంగ సంస్థలు ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారాయి." అని ఇండియా కూటమి నేతలు విమర్శించారు.

ఈ తేనీటి విందు భేటీకి ా×జజ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, శశిథరూర్, పవన్ ఖేఢాతోపాటు ఆర్జేడీ నేతలు తేజస్వీ యాదవ్, మనోజ్ ఝూ, జేఎంఎం నుంచి మహువా మాజీ, టీఎంసీ నేత మహువా మొయిత్రా, లెఫ్ట్ నేతలతోపాటు విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ భేటీకి ముందు రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఈ ప్రజా ఉద్యమంలో ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉన్నాయని చెప్పారు. తమ పోరాటం కొనసాగుతుందన్నారు.

## దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే-

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రతిపక్షాల తీరుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ సాధిస్తున్న అపారమైన ప్రజాదరణను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ా×= సాకుతో దేశంలోకి చొరబాటుదారులను ఓటర్లుగా మార్చాలనే కాంగ్రెస్ కుట్రలను దేశ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కూటమికి ఘోర పరాజయం తప్పదని అమిత్ షా జోస్యం చెప్పారు. బీజేపీ, మోదీల విజయాన్ని ఏదో ఒక కారణం చెప్పి కొట్టిపారేసే బదులు, కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సుదీర్ఘకాలం ఏలిన రాష్ట్రంలోనే గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నిక కూడా గెలవలేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. కల్పిత మీడియా ఈవెంట్లు, నిరంతర అబద్ధాల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం సాధ్యం కాదని హితవు పలికారు. వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఎన్‌డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించబోతోందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఆయన మిత్రపక్షాలు వరుసగా నాలుగో ఓటమికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. "బీజేపీ, మోదీ సాధిస్తున్న ప్రజాదరణను కేవలం ఒక ఎస్ఐఆర్ కారణమని కొట్టిపారేస్తున్నారు. మీరు నిజానికి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు మీరు సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న ఒక పెద్ద రాష్ట్రంలో(గుజరాత్‌లో), గత 41 ఏళ్లుగా ఒక్క ఎన్నికల్లో కూడా గెలవలేకపోయారు. ఇది మీ పార్టీ తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన విషయం. ఇటీవలే దేశంలో మూడు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ా×= ముసుగులో చొరబాటుదారులకు రక్షణ కల్పించే మీ వ్యూహాన్ని దేశప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. ఇకపై వారు మీ కుతంత్రాలకు లొంగరని నేను రాహుల్ గాంధీకి చెప్పాలనుకుంటున్నాను. 2029లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని రాహుల్, ఆయన సహచరులకు కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే భారీ మెజారిటీని సాధించబోతోంది. కాంగ్రెస్ మరొక పరాజయం వైపు, వరుసగా నాల్గో ఓటమి వైపు పయనిస్తోంది. దేశప్రజలు మోదీ, బీజేపీ, ఎన్డీయే వెంటే ఉన్నారు. ఈ సత్యాన్ని మీరు తిరస్కరించలేరు." రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా తెలిపారు. గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందిందన్నారు. ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అన్ని ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని, అందుకే కొత్తగా బ్యాలెట్ బాక్సులు అంటోందని ఎద్దేవా చేశారు. ఇవే ఈవీఎంలతో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది కదాని అడిగారు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకే ఈ ఆందోళనలు చేస్తుందని దుయ్యబట్టారు. "ఇటీవల దేశంలోని మూడు రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో ఉప ఎన్నికలు జరిగాయి. బంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదు. నౌగావ్‌లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి 1,42,000 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీజేపీ ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ నుంచి కైవసం చేసుకుంది. నందిగ్రామ్‌లో బీజేపీ అభ్యర్థి 76శాతం ఓట్లతో గెలిచి 1,22,000 ఓట్ల భారీ ఆధిక్యాన్ని సాధించారు. బంగాల్‌లోని రెజీనగర్‌లో బీజేపీ 75,000కు పైగా ఓట్ల తేడాతో విజయం సాధించి తృణమూల్ నుంచి ఆ స్థానాన్ని చేజిక్కించుకుంది. అలాగే పుదుచ్చేరిలో మిత్రపక్షమైన ా×చీ=జకి చెందిన చీణూ అభ్యర్థి 8,482 ఓట్ల తేడాతో గెలుపొందగా, కాంగ్రెస్ కేవలం 22% ఓట్లను మాత్రమే సాధించగలిగింది" అమిత్ షా అన్నారు.

## కేంద్రమంత్రి మురుగన్ రాజీనామా

**అక్కడ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యం!**

**తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో, కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు.**



కేంద్ర సహాయ మంత్రి ఎల్. మురుగన్ మంగళవారం తన మంత్రి పదవికి, అలాగే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో బీజేపీని బలోపేతం చేసేందుకు తాను అక్కడికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై మురుగన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుతం సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి పదవిలో ఉన్న మురుగన్? ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా తన రాజీనామాపై బీజేపీ నాయకుడు ఎల్. మురుగన్ మీడియాతో మాట్లాడారు. "నేను తమిళనాడు వెళ్లాలనుకుంటున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశా. రాష్ట్రంలో మా పార్టీని బలోపేతం చేసి, 2029 ఎన్నికలకు రంగం సిద్ధం చేయాలనుకుంటున్నా. ప్రధాని ఎల్లప్పుడూ తమిళుల ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం ఆయన తమిళనాడులో కూడా పర్యటించారు. ఆయన పట్ల ప్రజల ఉత్సాహాన్ని, ప్రేమను, ఆప్యాయతను నేను ప్రత్యక్షంగా చూశా. భారతదేశం, తమిళనాడు, బీజేపీ పట్ల మోదీకున్న అంకితభావాన్ని చూశాక, నేను కూడా పార్టీకి మరింత సమయం కేటాయించాలనే కోరిక నాలో కలిగింది. ఆయన నాయకత్వం నుంచి నేను పొందిన స్ఫూర్తి నాలోని బాధ్యతా భావాన్ని మరింత బలపరిచింది. కాబట్టి, ఇప్పుడు నేను క్షేత్రస్థాయికి తిరిగి వెళ్లి, మన కార్యకర్తలతో కలిసి నిలబడాలని భావిస్తున్నా. అంతేకాదు, 2029 లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో బీజేపీని బలోపేతం చేయడానికి పూర్తి సమయం అంకితం చేయాలనుకుంటున్నా. మంత్రి పదవుల నుంచి నాకు ఉపశమనం కలిగించి, పార్టీని బలోపేతం చేయడానికి నన్ను రాష్ట్రానికి పంపాలని ప్రధానమంత్రిని అభ్యర్థించా."

**భారత మాతకు, తమిళనాడుకు సేవ చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం**

మోదీ నాయకత్వంలో 'భారత మాత'కు, తమిళనాడుకు సేవ చేయడం తన జీవితంలో దక్కిన అత్యంత గొప్ప గౌరవమని మురుగన్? అన్నారు. సామాన్య పౌరుడి నుంచి కేంద్ర మంత్రి స్థాయి వరకు తాను సాగించిన ప్రయాణాన్ని మురుగన్ గుర్తుచేసుకున్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన కుటుంబంలో జన్మించిన నేను, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గంలో పనిచేయడం నా జీవితంలో లభించిన గొప్ప అదృష్టం. ఇకపై నేను ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి వెళ్లి, ప్రజలను కలుస్తూ, మన కార్యకర్తలకు అండగా నిలుస్తూ, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ పార్టీ ఉనికిని విస్తరించడంలో సహాయపడాలనుకుంటున్నాను. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేయాలని, 'వికసిత్? భారత్' దిశగా సాగే ప్రయాణంలో ప్రతి కుటుంబం తమ స్థానాన్ని గుర్తించేలా సహాయపడాలని నేను కోరుకుంటున్నాను" అని మురుగన్? పేర్కొన్నారు.

**మురుగన్? రాజకీయ నేపథ్యం**

కాగా, మురుగన్ 2021 సెప్టెంబర్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేస్తున్నారు. 2024 ఏప్రిల్?లో మధ్యప్రదేశ్ నుంచి ఎగువ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఆయన పదవీకాలం 2030 ఏప్రిల్?లో ముగుస్తుంది. అయితే, తాను తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలనుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన రాజ్యసభ ఎన్నికల్లో ఉత్తర్?ప్రదేశ్ నుంచి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కూడా బీజేపీ తిరిగి అవకాశం కల్పించలేదు. అయినప్పటికీ, ఆయన కేంద్ర మంత్రివర్గంలో సభ్యుడిగా కొనసాగుతున్నారు. అదేవిధంగా, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బి.ఎల్. వర్మకు కూడా ఎగువ సభ ఎన్నికలకు తిరిగి నామినేషన్ దక్కలేదు. ఆయన కూడా తన పదవిలో కొనసాగుతున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137